18వ వసంతంలోకి..
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
గురువారం 24 అక్టోబరు 2024
పేజీలు 8

# గుడ్డెద్దు చేలో పడ్డ చందాన జగన్‌రెడ్డి

కూటమి ప్రభుత్వంపై విషం చిమ్మే ప్రయత్నం
ఘోర పరాజయంతో నోటికొచ్చినట్టు మాట్లాడుతున్న వైనం
జగన్‌రెడ్డి పాలనలోనే మహిళలపై దాడులు
అయిదేళ్లలో 2 లక్షలకు పైగా కేసులు నమోదు
నేరాలను ఉక్కుపాదం అణచివేస్తోన్న కూటమి ప్రభుత్వం
మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆగ్రహం

సూర్యప్రతినిధి, బాపట్ల
ఘోరపరాజయంతో పరాభవంలో ఉన్న జగన్‌రెడ్డి గుడ్డెద్దు చేలో పడ్డట్టుగా వ్యవహరిస్తున్నారని, మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై విషం చిమ్మాలనే ప్రయత్నంలో నోటి కొచ్చిందల్లా మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. జగన్ రెడ్డి పాలనలో మహిళలపై జరిగినన్ని దాడులు ఇంకెప్పుడైనా జరిగాయా అని ప్రశ్నించారు. ఐదేళ్లలో 2 లక్షలకు పైగా కేసులు నమోదైతే వాటిని నిరోధించేందుకు అసలు చర్యలు తీసుకున్నారా అని ధ్వజమెత్తారు. తన ఇంటి పక్కనే దళిత



యువతిపై గ్యాంగ్ రేప్ జరిగితే నిందితుడు వెంకటరెడ్డిని ఐదేళ్ల పాటు అరెస్ట్ చేయకుండా జగన్ రెడ్డి చోద్యం చూశారని దుయ్యబట్టారు. అలాంటి జగన్‌రెడ్డి శాంతిభద్రతల గురించి మాట్లాడుతుంటే సిగ్గేస్తుందన్నారు. తన నియోజకవర్గంలోనే దళిత మహిళ నాగమ్మపై ఆత్యాచారం జరిగితే కనీసం పట్టించుకోలేదని, పరామర్శకు కూడా దూరంగా ఉన్నారని విమర్శించారు. జగన్ రెడ్డి తన పాలనలో యువతను గంజాయి, డ్రగ్స్, నాసిరకం మద్యానికి అలవాటు చేసి వారిని పెడదారి పట్టించారని చెప్పారు. ఆ ప్రభావంతోనే సైకోలుగా మారిన మగాళ్లు మహిళలపై దాడులు కొనసాగిస్తున్నారని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం నేరాలను ఉక్కుపాదంతో అణిచివేస్తోందని, మహిళలపై దాడులు జరిగిన ఘటనల్లో వెనువెంటనే పార్టీలకు, కులాలకు, ప్రాంతాలకు అతీతంగా నిందితులను అరెస్ట్ చేసి శిక్షిస్తున్నామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలియజేశారు.





ఢిల్లీలోని పార్లమెంట్ భవన్‌లో గృహ, పట్టణ వ్యవహారాల పార్లమెంటరీ కమిటీ ఛైర్మన్, ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి అధ్యక్షతన జరిగిన రెండో సమావేశంలో వివిధ ప్రధాన పథకాలు, కార్యక్రమాల అమలుకు సంబంధించి పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పరిధిలోని సంస్థలు, కార్యాలయాల పనితీరుపై సమీక్షించారు.

# 25న ఎమ్మెల్యే ఏలూరి ప్రజా 'దర్బార్'

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం
క్యాంప్ కార్యాలయంలో దర్బార్ నిర్వహణకు ఏర్పాట్లు
రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల అధికారులు హాజరు
సమస్యలను సత్వరమే పరిష్కరించేలా ప్రణాళిక

పర్చూరు, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎమ్మెల్యే ఏలూరి వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. ఈనెల 25న ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో పర్చూరు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రజా దర్బార్ కొనసాగనుంది. రెవెన్యూ, పంచాయతీ రాజ్, హౌసింగ్, అగ్రికల్చర్, ఆర్అండ్‌బి, ట్రాన్స్‌కో, గ్రామీణాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ప్రధాన శాఖల అధికారులు ఈ దర్బార్‌లో పాల్గొననున్నారు. ప్రజా



సమస్యలను నేరుగా పరిష్కరించేందుకు ఎమ్మెల్యే ఏలూరి సారధ్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

**ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా...**

గత వైసిపి ప్రభుత్వంలో ప్రజల ఎదుర్కొన్న అనేక సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేలా ఈ కార్యక్రమానికి రూపకల్పన చేశారు. తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఇంజనీరింగ్ శాఖల అధికారులు ఇతర శాఖల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేలా ఎమ్మెల్యే ఏలూరి ఆయా శాఖల అధికారులను మిగతా 3లో

# ఆర్వోబి, సబ్‌వే నిర్మాణానికి నివేదికలను సిద్ధం చేయాలి

టంగుటూరు రైల్వే క్రాసింగ్ ప్రదేశాన్ని పరిశీలించిన కలెక్టర్

టంగుటూరు, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని టంగుటూరు రైల్వే క్రాసింగ్ 194 నెంబర్ వద్ద నిర్మించనున్న నూతన ఆర్వోబి ప్రదేశాన్ని, రైల్వే క్రాసింగ్ 193 వద్ద సబ్ వే నిర్మించేందుకు ప్రతిపాదిత ప్రదేశాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా, రహదారులు, భవనాల శాఖ ఇంజనీరింగ్ అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా రైల్వే క్రాసింగ్ 194 వద్ద ప్రతిపాదించిన ఆర్.ఓ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి ఎస్టిమేషన్ తదితర వివరాలను రైల్వే క్రాసింగ్ 193 వద్ద సబ్ వే నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదన వివరాలను ఆర్అండ్‌బి అధికారులను అడిగి తెలుసుకున్నారు. వీటికి సంబంధించిన ఎస్టిమేషన్స్, ప్రతిపాదనలు త్వరగా పంపాలని జిల్లా కలెక్టర్, ఆర్అండ్‌బి అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఒంగోలు ఆర్డీఓ లక్ష్మి ప్రసన్న, ఆర్అండ్‌బి ఎస్ఈ దేవానందం, ఈఈ గోపి నాయక్, ఏఈ నాగార్జున, తహశీల్దార్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



www.kimshospitals.com
KIMS HOSPITALS™ ONGOLE
KIMS HOSPITALS
ONGOLE
Welcomes



డా॥ కార్తీక్ బాబు పెరుమాళ్ళ
MBBS, DNB (General Surgery)
FMAS, FALS-HPB, FIAGES, EFIAGES, FALS-Bariatric Surgery
Fellowship in Laparoscopic Hepato-Pancreato-Biliary Surgery
Bariatric surgery and Therapeutic Endoscopy
FALS - Robotic Surgery

జనరల్ సర్జరీ, లాప్రోస్కోపిక్
సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ విభాగం

ఇప్పుడు మన కిమ్స్ హాస్పిటల్, ఒంగోలు నందు
సోమవారం నుండి శనివారం – ఉ॥ 9.00 నుండి సా॥ 6.00 గం॥ల వరకు

అందించు సేవలు :
- ల్యాప్రోస్కోపిక్ గ్యాస్ట్రిక్ సర్జరీలు
- పేగు క్యాన్సర్ శస్త్ర చికిత్సలు
- ప్యాంక్రియాస్ (క్లోమ గ్రంథి) శస్త్ర చికిత్సలు
- ఇంటస్టెయినల్ ఆర్కిడోపెక్సీ అండ్ పర్సరేషన్
- పొట్టలో అన్ని రకాల కణితులు శస్త్ర చికిత్సలు
- ల్యాప్రోస్కోపిక్ గ్యాస్ట్రిక్, హెర్నియా, బేరియట్రిక్, ఇంట్రస్టెయినల్ సర్జరీలు
- లివర్ & గాల్‌బ్లాడర్ సర్జరీలు
- లేజర్ పైల్స్, ఫిస్టులా ఆపరేషన్లు
- రొమ్ము కణితలు మరియు రొమ్ము క్యాన్సర్
- థైరాయిడ్ కణితలు మరియు థైరాయిడ్ క్యాన్సర్ సర్జరీలు

యాక్సిడెంట్ / ఎమర్జెన్సీ కేసులు 24గం॥ చూడబడును.

NH-5, మార్కెట్ యార్డ్ వెనుక, ఒంగోలు.
ఫోన్: 08592-667788, 888 666 7917

# రైతు బజార్‌ను పరిశీలించిన మున్సిపల్ కమీషనర్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం నందమూరి తారక రామారావు కూరగాయల మార్కెట్ వద్ద గల రైతు బజార్ ను మునిసిపల్ కమీషనర్ జి. రఘునాథ రెడ్డి పరిశీలించారు. రైతు బజార్ నందు దుకాణాలు కేటాయించినప్పటి రోడ్డును ఆక్రమించి వ్యాపారాలను నిర్వహిస్తున్న వారిని అక్కడనుండి సిబ్బందిచే దగ్గరుండి తీయించి రైతు బజార్ లోకి తరలించారు. రైతు బజార్ ఎదురుగా బ్రిడ్జి కింద స్థలము ను ఆక్రమించి వ్యాపారం నిర్వహిస్తున్న హోల్ సేల్ దుకాణాలను దగ్గరుండి పోలీసు వారి సహకారంతో సిబ్బందిచే తొలగింపచేశారు, కూరగాయల మార్కెట్ పరిధిలో ఎక్కడైనా రోడ్డును ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తే సహించేది లేదన్నారు.హోల్ సేల్ వ్యాపారస్తులు మార్కెట్ నందు ఖాళీగా ఉన్న దుకాణాలను బహిరంగ వేలం ద్వారా పొంది వ్యాపారాలు నిర్వహించుకోవాలని సూచించారు. అనంతరం రైతు బజార్ నందు కూరగాయల కొనుగోలు చేసిన కొనుగోలు దారులతో మాట్లాడారు ఇంతకాలం తర్వా త రైతు బజారును మంచి వసతులతో పునఃప్రాంభించి నం దుకు శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ కి కొనుగో లుదారులు ధన్యవాదాలు తెలిపి హర్షం వ్యక్తం చేసారు.. ఆయన వెంట రెవిన్యూ ఆఫీసర్ షేక్ జబ్బార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు షేక్.ఇమామ్, శివరామకృష్ణ, శానిటరీ ఇన్స్పెక్టర్లు శ్రీనివాసరావు, సిహెచ్ కరుణ, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మానవతా దృక్పథంతో ఫ్రెండ్స్ ఆర్థిక సాయం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: మానవతా దృక్పథంతో కష్టాలలో ఉన్న నిరుపేదలకు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సహాయ సహకారాలు అందిస్తూ వారి కష్టాలను తీర్చడం కోసం చిరు సహాయం చేయడం జరుగుతుందని ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులు నందిపాటి శ్రీరామ్ సునీల్ అన్నారు. కర్లపాలెం మండలం గణపవరం గ్రామం దేవుడు మాన్యంలో నివసిస్తున్న యశ్వంత్ కుమార్ అనే బాబు పుట్టిన ఐదు సంవత్సరాల నుండి పక్షవాతంతో పూర్తిగా మంచానికి అంకితం కావడంతో ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బాలుడికి బుధవారం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గత కొన్ని సంవత్సరాలుగా ఆర్గనైజేషన్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలు నిజమైన పేదలకు లబ్ధి చేకూరుతున్నాయని పేదవారికి సహాయం అందించడానికి ముందుకు వస్తున్న తమ సభ్యులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ అధ్యక్షులు బండ్రెడ్డి గోపి, ట్రెజరర్ జోగి సువర్ణ రాజు, మద్దిబోయిన గోపి, చెల్లి అశోక్ కుమార్,బండ్రెడ్డి అంకమ్మరావు, యాశం రాజా రమేష్, బండి శ్రీనివాసరావు, బీమా కోటేశ్వరరావు,కందుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ పీపుల్స్ నేషనల్ వైస్ చైర్మన్‌గా యన్నం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం పెసర్లంక గ్రామానికి చెందిన దళిత నాయకుడు,నంది అవార్డు గ్రహీత,ఎస్ సి ఆర్ పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,సి ఎం న్యూస్ చానల్ మేనేజింగ్ డైరెక్టర్ యన్నం సురేష్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ పీపుల్స్ నేషనల్ వైస్ చైర్మన్ గా నియమించబడ్డారు.ఈ మేరకు హెచ్ ఆర్ పి సి పి నేషనల్ చైర్ పర్సన్ ఉన్నం జ్ఞానసుందరి చేతుల మీదుగా విజయవాడలోని హెచ్ ఆర్ పి సి పి ప్రధాన కార్యాలయంలో బుధవారం నియమాక పత్రాన్ని ఆయన అందుకున్నారు.ఈ సందర్భంగా యన్నం సురేష్ మాట్లాడుతూ తనను నేషనల్ వైస్ చైర్మన్ గా నియమించటం చాలా ఆనందంగా ఉందని నాపై ఎంతో నమ్మకముగా నేషనల్ కమిటీ వారు నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాధ్యతగా ఈ పదవిని నిర్వర్తిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కారుమూరు మోహన్ రావు,తాత రవితేజ,కారుమూరు హానోక్, కాసుల పద్మావతి,తదితరులు పాల్గొన్నారు.

# శివాలయాన్ని సందర్శించిన మండల స్థాయి అధికారులు



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండలంలోని అడవులదీవి గ్రామం ప్రధాన కూడలి ప్రక్కనే శివాలయం దేవస్థానం చిన్నపాటి వర్షానికి ముంపుకు గురవుతుందని ప్రతి సంవ త్సరం వర్షాకాలంలో వర్షాలు పడినప్పుడు ఆలయంలోకి నీరు ప్రవేశించి భక్తులకు ఆటంకం కలుగుతుందని నీరు బయటకు వెళ్లే మార్గాన్ని అధికారులు చొరవ చూపాలంటు ఆలయ కమిటీ నిర్వాహకులు జిల్లా అధికారులు దృష్టికి తీసుకువెళ్లడంతో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు బుధవారం తాసిల్దార్ షాకీర్ పాషా, ఎంపీడీవో నర్రా నాగల క్ష్మి, ఈవో పి ఆర్ డి ఎం. రవిశంకర్, పంచాయితీ కార్యదర్శి ఎం. శ్రీనివాసరావు, అడవుల దీవి సందర్శించి ఆలయాన్ని పరిశీలించారు. పూర్వకాలంలో నిర్మించిన శివాలయం కనుక ఇప్పుడున్న పరిస్థితుల్లో రోడ్డుకి చాలా డౌన్లో ఉండటం వలన మరియు డ్రైనేజీ కాలువలు లేకపోవడం వర్షపు నీరు ఆలయంలోకి ప్రవేశిస్తున్నాయని అంచనా వేశారు. అయితే పరిశీలించి నివేదికను తయారుచేసి పై అధికారులకు పంపు తావని వారు తెలియపరిచారు. వారి వెంట సచివాలయ సిబ్బంది ఉన్నారు.

# సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం కొండుబోట్లవారిపాలెం గ్రామంలో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి బాపట్ల పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజినీ జీవన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వమే ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం మంచి పరిణామం అని, రైతులకు మేలు చేసే విధంగా కూటమి ప్రభుత్వం తప్పకుండా కృషి చేస్తుందని తెలియజేశారు. కేబీ పాలెం అగ్రికల్చర్ అధికారి దీప్తి మాట్లాడుతూ మాట్లాడుతూ ఎలుకలను సమర్థవంతంగా నివారించుటకు సమగ్ర సంరక్షణ పద్ధతులు అయినటువంటి సాగు పద్ధతులు, యాంత్రిక పద్ధతులు, జీవ నియంత్రణ పద్ధతులు, రసాయనిక పద్ధతులు పాటించాలి అని రైతులకు సూచించారు. అదేవిధంగా ప్రస్తుతము రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా బ్రోమోడయోలిన్ మందును 100% శాతం రాయితీపై సరఫరా చేయుచున్నది. అదేవిధంగా విషపు ఎర తయారీ విధానాన్ని కూడా రైతులకు తెలియజేశారు. 1 హెక్టారుకు బ్రోమోడయోలిన్ 10 గ్రాముల చొప్పున 100 గ్రాముల విషపు ఎర తయారీకి, 2 గ్రాముల బ్రోమోడయోలిన్ మందును, 96 గ్రాముల నూకలు, 2 గ్రాముల నూనె కలిపి ఒక్కొక్క సజీవ బొరియకు 10 గ్రాముల చొప్పున విషపు ఎరను పొట్లాలు కట్టి బొరియల్లో వేయాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు శ్యాంబాబు, ఫీల్డ్ అసిస్టెంట్ వాసు, గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆక్రమానికి గురైన దేవస్థానం భూమిని కోర్టు తీర్పు ద్వారా స్వాధీనం



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా, నిజాంపట్నం మండలం ముత్తుపల్లి గ్రామంలోని శ్రీ సీతారామ స్వామి దేవస్థానానికి చెందిన సర్వేనెంబర్ 156 లో ఎ 2,14 సెంట్లు భూమి నగరం మండలం పెద్దాపురంలో ఉండగా ఆ భూమి ఇతరులు ఐన ఇద్దరు వ్యక్తులు ఆక్రమానికి గురిచేశారు. ఆ భూమిపై దేవస్థానం వారు కోర్టును ఆశ్రయించగా గత సంవత్సరం 26,9,2023 తేదీన మొదటి వ్యక్తి పై కోర్టులో గెలవగా ఆక్రమించిన భూమిని అతను వద్ద నుండి ఎం 1,14 సెంట్లు భూమిని స్వాధీన పరుచుకున్నట్లు మరియు రెండవ వ్యక్తి మీద 23,10,2024 తేదీన గెలిచిన1 ఎకరం భూమిని కోర్టు ఉత్తర్వుల మేరకు కోర్టు అమీనా వచ్చి ఆ భూమిని దేవస్థానానికి స్వాధీనం పరచిన ఎ 2,14 సెంట్లు భూమి స్వాధీన పత్రాలను ఎండోమెంట్ కార్యనిర్వాహణ అధికారి ఎం నాగయ్యకు అందించారు.

## ఎలుకల నివారణను ప్రోత్సహించటం రైతులకు ఉపయోగకరం: తాండ్ర



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామంలోని రైతు సేవా కేంద్రం వద్ద జరిగిన సామూహిక ఎలుకల నివారణ మందు పంపిణీలో పాల్గొని రైతులకు ఉచితంగా ఆ సెగ్మెంట్ ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ తాండ్ర మాట్లాడుతూ ప్రభుత్వమే రైతులను ప్రోత్సహిస్తూ ఎలుకలను సామూహికంగా నివారించటానికి ఉచిత మందు పంపిణీ చేయటం రైతులకు చాలా ఉపయోగకరం అని తెలియ జేసి, ఈ సదవకాశాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో విలేజ్ అగ్రికల్చరల్ అసిస్టెంట్ నవ్యశ్రీ, టిడిపి ఇన్చార్జి మునిపల్లె చిన్న, గ్రామ పెద్దలు తాండ్ర శేషగిరి, సోమా శేషయ్య , ఇక్కుర్తి ఆంజనేయులు, బీసాబత్తుని లక్ష్మణ, నర్రావుల మోహన్, గరిగంటి పవన్, గోపాల్ మొదలగు వారు పాల్గొన్నారు.

## 25న మెగా రక్తదా శిబిరం: సీఐ



గిద్దలూరు, మేజర్‌న్యూస్: స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో అక్టోబర్ 25వ తేదిన శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి నిర్వహించు మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని యువకులను గిద్దలూరు అర్బన్ సిఐ సురేష్ విజ్ఞప్తి చేశారు. పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అత్యవసర సమయంలో రక్తం అవసరమై ఇబ్బందులు పడే వారిని దృష్టిలో ఉంచుకొని యువకులు రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని సీఐ సురేష్ యువతకు సూచించారు. రక్తదానం చేయాలనుకునే వారు గిద్దలూరు పోలీస్ స్టేషన్‌లో మీ పేరు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.

## రైతులకు పత్తి పంటపై అవగాహన




తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పోతలపాడు, గానుగపెంట గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి టి.వెంకటేశ్వర్లు పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్తి పంటను పరిశీలించడమే కాక అన్ని పంటలను పరిశీలించి తగు సలహాలు, సూచనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిబ్బంది ముని కాశయ్య, శ్వేత, మనోజ్, చంద్రశేఖర్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎలుకుల ముందు పంపిణీ



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: పొలాలలో ఎలుకల బోను మరియు బుట్టలు ఉపయోగించి పైరు తొలి దశలోనే ఎలుకల నియంత్రించాలని స్థానిక సర్పంచ్ కేశన ముత్యాలమ్మ, సోమయ్యలు రైతులకు సూచించారు. బుధవారం మండలం లోని బొర్రా వారి పాలెం సచివాల యంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సామూహిక ఎలుకల నివారణ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ పాల్గొని మాట్లాడుతూ ఎలుక బొరియల్ లో ఉదర యంత్రాన్ని ఉపయోగించి పొగ పెట్టి సంపాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు ఎస్. శివరామకృష్ణ, బొర్ర వెంకటే శ్వరరావు, పిచ్చియా, కిషోర్, తిరుపతమ్మ, వీఆర్వో సుభాని, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## న్యూరో సైకియాట్రీపై అవగాహన సదస్సు



బాపట్ల, మేజర్‌న్యూస్: న్యూరో సైకియాట్రీ పై అవగాహన సదస్సు పి ఎస్ కే కాలేజ్ ఆఫ్ నర్సింగ్ బాపట్ల నందు కార్యశాల నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పేర్లి సందీప్ మాట్లాడుతూ సమాజంలో పెరుగుతున్న మానసిక రుగ్మతలను ఏ విధంగా ఎదుర్కోవాలి వాటిని ఎలా పరీక్షించుకోవాలి అని తెలియజేశారు. కళాశాల చైర్మన్ పేర్లి సునీల్, కళాశాల అధ్యాపకులు రత్నకర్, సుష్మా, ఆశా, వాసంతి, అంజమ్మ, నర్సింగ్ విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఎలుకల నివారణకు విషపు ఎర పంపిణీ



నగరం, మేజర్‌న్యూస్: సామూహిక ఎలుకల నివారణ, పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయాధికారి వి. రమేష్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. బుధవారం మండల పరిధిలోని పెదమట్లపూడి, ఈదుపల్లి గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ బ్రోమోడయోలిన్ మందును 96:2:2 నిష్పత్తిలో కలిపి రైతుల పొలాల వద్ద గ్రామ వ్యవసాయ సహాయకులు పర్యటిస్తూ, 10 గ్రాముల వంతున విషపు ఎరను కాగితం చుట్టి బొరియవద్ద పెడతారని చెప్పారు. మందు ప్యాకెట్లను ఎట్టి పరిస్థితుల్లో రైతులకు ఇవ్వరన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి కె. నాగశ్రీనివాస రావు, విఆర్‌ఓలు, పంచాయితీ కార్యద ర్శులు, ప్రజాప్రతినిధులు, రైతులు, గ్రామ వ్యవసాయ సహాయకులు, ఎంపి ఇఓలు తదితరులు పాల్గొన్నారు.

# ఇటుకబట్టీ మట్టి క్వారీలో ఇద్దరు యువకులు గల్లంతు

## లోతుగా ఉన్న పూడికలోకి దిగి ఊపిరాడక దుర్మరణం - కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న తల్లిదండ్రులు, కుటుంబీకులు



అద్దంకి మేజర్ న్యూస్: ఇటుకబట్టీల మట్టికోసం తవ్విన గుంత ఇద్దరు యువకులు ప్రాణాలను బలికొంది. ఈ సంఘటన బుధవారం మండలం లోని కొటికలపూడిలో చోటు చేసుకుంది. పక్క ఇళ్లలో ఉండే ఇద్దరు యువకులు కాలేషా(18), అబ్దుల్లా(15) గేదెలు మేపుకునేందుకుపొలానికి వెళ్లారు. సాయంత్రం నాలుగు గంటలకు పొలం వెళ్లిన గేదెలు ఇంటికి చేరాయి. వాటి వెంట వెళ్లిన యువకులు మాత్రం చీకటి పడే వరకు ఆచూకీ లేదు. అనుమానించిన కాలేషా తండ్రి హిమాంసాహెబ్ అలియాస్ బుడే సాహెబ్ కుమారుడ్ని వెతుక్కుంటూ పాత కొటికలపూడి బాట పట్టారు. మధ్యలో కనిపించిన ఇటుక బట్టీల కోసం తవ్విన క్వారీలో పైకి కనిపిస్తున్న వెంట్రుకల్ని చూసి చలించాడు. అనుమానంతో కిందకు వెళ్లి గుంతల్లో ఉన్న యువకుడ్ని బయటకు తీసి పరిశీలించగా అప్పటికే మృతి చెంది ఉన్నాడు. విషయం తెలిసిన గ్రామస్తులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గల్లంతైన మరో యువకుడి కోసం గాలించారు. ఎక్కడా ఆచూకి లభించలేదు. అనుమానంతో అదే ఇటుకబట్టీ గుంతలోనిశితంగా పరిశీలించగా ఆచూకీ లభ్యమైంది. దీంతో ఆ యువకుడి మృతదేహాన్ని కూడా బయటకు తీసి ఇంటికి తరలించారు. మృతుడు కాలేషాతల్లిదండ్రులు హిమాంసాహెబ్ నాగూరీ కూలీ పనులు చేస్తుంటారు. రెండో యువకుడు అబ్దుల్లా తండ్రి కాలేషా ఏడు సంవత్సరాల క్రితం విద్యుదాఘా తంతో మృతి చెందాడు. తల్లి రజియా కూలీ పనులతో కుటుంబాన్ని పోషిస్తుంది. ఇద్దరు యువకులకు చెరొక సోదరి ఉన్నారు. ఇద్దరు యువకులు ఇటుకబట్టీ గుంతలో పడి మృతిచెందడంతో కొటికలపూడిలో హృదయ విదారక సంఘటన చోటు చేసుకుంది. ఇంటర్ వరకు చదివినకాలేషా కుటుంబ అవసరాల నిమిత్తం బైకు మెకానిక్గా శిక్షణ పొందుతున్నాడు. రోజూ అద్దంకి వెళ్లే ఇతను అనుకోకుండా గేదెల వద్దకు వెళ్లాల్సి వచ్చింది.ఇంటి పక్కనే ఉంటున్న అబ్దుల్లా తిమ్మాయపాలెం జెడ్పీ ఉన్నత పాఠశా లలో ఆరో తరగతి చదువుతున్నాడు. ఇద్దరు యువకులు మృతితో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. మృతుల కుటుంబాలను సర్పంచి పూనాటి విక్రం,స్థానిక నేతలు పరామర్శించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతుల బంధువుల నుంచి ఫిర్యాదు స్వీకరించి కేసు నమోదు చేయనున్నట్లు వెల్లడించారు.

# కౌలు రైతులు తప్పని సరిగా కౌలు కార్డు తీసుకోవాలి




చీమకుర్తి, మేజర్‌న్యూస్ : మండలంలోని బూదవాడ గ్రామంలో వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో బుధవారం "పొలం పిలుస్తోంది" కార్యక్రమం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు పాల్గొన్నారు. మండల వ్యవసాయాధికారి భాస్కర్ మాట్లాడుతూ ప్రతి మంగళ , బుధవారాలలో రోజూకు రెండు గ్రామాలు చొప్పున పొలం పిలుస్తోంది కార్యక్రమము ముఖ్య ఉద్దేశ్యం గురించి వివరించారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ పంట వేసిన ప్రతి రైతు ఈ-పంట నమోదు చేసుకొంటే కలిగే ప్రయోజనాలు ,కౌలు రైతులు తప్పనిసరిగా కౌలు కార్డ్ తీసుకోవాలని చూసించారు. రబీ లో ప్రధాన మంత్రి పసల భీమ యోజన క్రింద పంటల వారీగా ,ఎకరానికి శ నగ : 368, వరి : 215, జొన్న:60,మినుము:102, ఎండు మిరప :525 రూపాయిలు భీమ క్రింద చెల్లించాలి అని తెలియ పరిచారు. డ్రోన్ టెక్నాలజీ ద్వార పురుగు మందులు పిచికారీ గురించి వివరించారు. కంది పంటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రైతులు వ్యవసాయ యాంత్రికరణ పథకంలో సబ్సిడీ పై పనిముట్లు, పైపులు రైతులు కోరి ఉన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి డి.వి.భాస్కర్, వ్యయసాయ విస్తరణ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు, మరియు రైతులు పాల్గొన్నారు.

# ఝార్ఖండ్ రాష్ట్ర తమర్ అసెంబ్లీ నియోజకవర్గ కో ఆర్డినేటర్‌గా ఈదా సుధాకరరెడ్డి నియామకం



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఝార్ఖండ్ రాష్ట్ర తమర్ అసెంబ్లీ నియోజకవర్గ కో ఆర్డినేటర్‌గా ఈదా సుధాకర్‌రెడ్డి నియమితు లైయ్యారు. ఝార్ఖండ్ రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో తమర్ అసెంబ్లీ నియోజకవర్గ ఏఐసిసి కో- ఆర్డినేటర్‌గా నా నియామకానికి కృషి చేసిన ఏపీసీసీ అధ్యక్షురాలు వైస్ షర్మిలారెడ్డికి, ఏఐసీసీ కార్యదర్శి , ఝార్ఖండ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల బాధ్యులు డా సిరివెళ్ల ప్రసాద్‌కి నన్ను నియమించిన ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీకి, ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గేకి, ఏఐసీసీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీకి, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీకి, ఏఐసీసీ ప్రధానకార్యదర్శి, సంస్థాగత వ్యవహారాల బాధ్యులు కెసి వేణుగోపాల్‌కి, ఏఐసీసీ ప్రధానకార్యదర్శి ఏపీసీసీ వ్యవహారాల బాధ్యులు మాణిక్కం ఠాగూర్‌కి హృదయ పూర్వక కృత్ఞతలు తెలియజేశారు. నా మీద నమ్మకంతో నాకు అప్పగించిన బాధ్యతలను క్రమశిక్షణతో నిర్వర్తించి ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపునకు శాయశక్తులా కృషి చేస్తానని తెలియజేశారు.

# విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని వినతి



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : మండ లంలోని కనపర్తి పంచాయతీ పరిధిలోని దాసరివారి పాలెంకు సంబందించి దీర్ఘకాల ంగా ఉన్న విద్యుత్ సమస్యలు పరిష్కరిం చాలని కోరుతూ బుధవారం ఉప్పు గుండూరు సబ్ స్టేషన్‌లో విద్యుత్ అధి కారులకు సిపిఎం ఆద్వర్యంలో గ్రామ స్తులు వినతిపత్రం అందచేశారు. ఈసంద ర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఎప్పుడో 1978లో విద్యుత్ లైన్లు వేసారు అప్పటినుండి నేటివరకు ఎటువంటి మరమ్మతులు గాని కొత్తస్తంభాలు వేసిన దాఖలాలు లేవు దాంతో స్తంబాలన్ని శిదిలావస్థకు చేరి కూలీపోయేవిదంగా ఉన్నాయి దాంతో విద్యుత్ తీగలు చేయిఎత్తితే తగిలే విదంగా ఉన్నవి తద్వార గడ్డిబండ్లు పోవాలంటే ఇబ్బందికరంగా ఉంది. ఈ నేపద్యంలో ఎప్పుడు ఏమి ప్రమాదం జరుగుతుందోనని గ్రామస్తులం అందరం ప్రాణాలు అరచేతపట్టుకొని బిక్కుబిక్కు మని గడపవలసిన పరిస్దితి నెలకొందన్నారు.

ఇప్పటికైన ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని శిదిలావస్దకు చేరిన స్తంభాలను తొలగించి కొత్తస్తంభాలు ఏర్పాటు చేసి తీగలుపైకి ఉండేలా చర్యలు తీసుకొని ఎటువంటి ప్రమాదాలు జరగకుండ చర్యలు తీసుకోవాలని గ్రామప్రజలు కోరుతున్నారు. ఈకార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి టీ శ్రీకాంత్, గ్రామస్తులు కొమరగిరి రామాంజనేయులు, చలంచర్ల ఏసు, శానం సుబ్బారావు, ఆనందరావు, కొమరగిరి వేణు, తదితరులు ఉన్నారు.

# 25న ఎమ్మెల్యే ఏలూరి ప్రజా 'దర్బార్'

**మొదటి పేజీ తరువాయి** ఆదేశించనున్నారు. ప్రధానంగా ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలను రైతులు ఎదుర్కొంటున్న సమస్య లను తక్షణమే పరిష్కరించేందుకు చొరవ చూపనున్నారు. తాసిల్దారులతో పాటు ఆయా శాఖల సంబంధించి డిప్యూటీ తహసీల్దార్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, వీఆర్వోలు పాల్గొననున్నారు. అలాగే ఎంపీడీవోలతోపాటు మండల పరిషత్తు అధికారులు పంచాయతీ సెక్రటరీలు, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, ఆర్‌అండ్‌బి, ఇరిగేషన్, కృష్ణా వెస్ట్రన్ డెల్టా ఇంజనీరింగ్ అధికారులు హాజరుకానున్నారు. అలాగే ట్రాన్స్‌కో హౌసింగ్ ఏఈలు డిఇలు, ఏపీవోలు, ఏటీఎంలు, సిడిపిఓలు, అగ్రికల్చర్ ఆర్టికల్చర్ ఏడీలు ఏవోలు హాజరుకానున్నారు.

### ప్రతిపక్షంలోనూ ప్రజల కోసం...

ఎమ్మెల్యే ఏలూరి గత ఐదు ఏళ్ళు ప్రతిపక్షంలో ఉన్న ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేశారు. ఆయా శాఖల అధికారులతో నేరుగా మాట్లాడి ప్రజా సమస్యలను పరిష్కరించేలా చొరవ చూపారు. అనేక సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత సేవలందించారు. ప్రజలు పడుతున్న అనేక ఇబ్బందులను తన సొంత నిధులతో పరిష్కరించారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. ఎక్కడికక్కడ సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఇప్పటికే అనేక సమస్యలకు పరిష్కారం చూపారు.

### ప్రజా సంక్షేమమే లక్ష్యం

గత ఐదేళ్లు వైసిపి పాలనలో ప్రజలు అనేక సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రజల కోసం ఏర్పడిన ప్రజా ప్రభుత్వం సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. దశలవారీగా ప్రాధాన్యత క్రమంలో సమస్యల పరిష్కారానికి ప్రణాళికలు చేపట్టామ న్నారు. పర్చూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా నిలిపేం దుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రానికి రోల్ మోడల్ గా నియోజక వర్గాన్ని తీర్చిదిద్దుతామన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు పర్చూరు ప్రజాదర్బారుకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు.

# డిగ్రీ మూడవ సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేయండి

## యూనివర్శిటి వైస్ ఛాన్సలర్ మూర్తికి పిడిఎస్‌యు వినతి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నవంబర్ 5వ తేదీ నుంచి జరగవలసిన డిగ్రీ మూడవ సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆంధ్ర కేసరి యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ డివిఆర్ మూర్తికి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షుడు ఎల్. రాజశేఖర్ మాట్లాడుతూ గత నెల రోజుల నుంచి ప్రకాశం జిల్లాలో కురిసిన రకాల వర్షాల కారణంగా విద్యా సంస్థలకు ఎక్కువగా సెలవులు రావడం వల్ల యూనివర్సిటీ పరిధిలో ఉండే కళాశాలలో సిలబస్ పూర్తి కాలేదన్నారు. అలాగే గత నెల మొత్తం కూడా దసరా, వినాయక చవితి పండుగలు నేపథ్యంలో కళాశాలకు సెలవులు వచ్చాయన్నారు. అందువలన సిలబస్ పూర్తి కాక పోవడం వల్ల విద్యార్థులు చదవలేదు అన్నారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సర్, విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని పరీక్షలను వాయిదా వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షుడు సిహెచ్ శ్యాం, నాయకులు బాలాజీ, సతీష్, కోటి తదితరులు పాల్గొన్నారు.

# దోమ కాటు వ్యాధులపై జాగ్రత్తగా ఉండాలి



మద్దిపాడు, మేజర్‌న్యూస్: దోమల వలన సంక్రమించే వ్యాధుల పట్ల స్థానిక మద్దిపాడు మండల ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మద్దిపాడు గ్రామంలోని ఎస్సీ హాస్టల్ పరిసరాల్లోని నీటి గుంటల్లో మురికి నీరు కాలువల నందు అబైట్ (క్రిమి నాసిక సంహారిణి) పిచికారి చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఆనందమోహన్ ఆధ్వర్యంలో ఆయిల్ బాల్స్ వదలడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సిహెచ్ రజిత కుమారి, హెచ్‌సీతమ్మ, హెల్త్ అసిస్టెంట్ సురేష్ బాబు, హెల్త్ సూపర్వైజర్ కె. బాలకోటయ్య పాల్గొన్నారు. మరియు మద్దిపాడు మండలంలోని గార్లపాడు పంచాయతీ పరిధిలో సర్పంచి గంగిరెడ్డి ఆధ్వర్యంలో దోమల నివారణకు ముందు జాగ్రత్త చర్యగా ఫాగింగ్ (పొగ) నిర్వహించారు.

# అధికారులు భాధ్యతగా పనిచేయాలి

- నిర్లక్ష్యం వహిస్తే కఠినచర్యలు
- ప్రజాదర్బార్లో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

సి.ఎస్.పురం, మేజర్న్యూస్: ప్రజాసమస్యల పరిష్కారం కోసం ప్రజలకు సేవలందించడానికి అన్ని శాఖల అధికారుల సమక్షంలో ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి పరిష్కరించడానికి చక్కటి వేదిక ప్రజాదర్బార్ అని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని అన్నిగ్రామాల నుండి ప్రజలు భారీసంఖ్యలో హాజరై వివిధ సమస్యలపై ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా మండలకేంద్రమైన సిఎస్ పురం పట్టణంలో డ్రైనేజీ, ట్రాఫిక్ నియంత్రణ, ఆక్రమణలు తొలగింపు తదితర సమస్యలపై మండల బిజెపి అధ్యక్షుడు ఇండ్ల వెంకటసత్యం, పలువురు నాయకులు ఫిర్యాదు చేయగా వెంటనే చర్యలు తీసుకోవాలని పోలీసు సిబ్బందికి సూచించారు. అదేవిధంగా గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారిలో భూములు కోల్పోయిన




రైతులకు నష్టపరిహారం ఇవ్వలేదని ఎమ్మెల్యేకు పట్టణానికి చెందిన రైతులు అర్జీ ఇచ్చారు. అప్పటి తెలుగుదేశం ప్రభుత్వంలో సి.ఎస్.పురంలో షాదీఖానా నిర్మాణానికి శంఖుస్థాపన చేశారని నిధులు మంజూరు చేయాలని ముస్లిం నాయకులు ఫిర్యాదు చేశారు. మండలంలోని పలుగ్రామాల్లో పంచాయతీ సర్పంచులు, కార్యదర్శులు పనులు చేయకుండా బిల్లులు చేసుకున్నారని చర్యలు తీసుకోవాలని పిర్యాదు చేయగా మండలప్రత్యేకాధికారి కె.శ్రీనివాసులురెడ్డిని పరిశీలించి చర్యలు తీసుకోవాలని అన్నారు. సి.ఎస్.పురం సచివాలయంకు స్థానిక రైతు సేవా కేంద్రం నుండి విద్యుత్ వాడకంవలన 30వేల రూపాయలు విద్యుత్ బిల్లు వచ్చినట్లు ఎమ్మెల్యే దృష్టికి ఎఓ రాధ తీసుకురాగా వెంటనే బిల్లు చెల్లించి సచివాలయంకు మీటరుకు దరఖాస్తు చేయాలని కార్యదర్శి బ్రహ్మానందరెడ్డికి సూచించారు. ఈ సందర్భంగా మండలంలో పలుగ్రామాల నుండి రైతులు భూసమస్యలపై ఫిర్యాదు చేశారు. అదేవిధంగా విద్యుత్, తాగునీటి, ఆధార్ నమోదు, పింఛన్లు, రహదారులు రెవెన్యూ సమస్యలపై ప్రజాదర్బార్ నందు ప్రజలు అర్జీలు ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులు నిర్లక్ష్యం విడనాడి బాధ్యతగా పనిచేయాలని ప్రజాసేవ కోసం నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషిచేస్తున్నట్లు అధికారులు క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను పరిష్కరించడానికి కృషిచేయాలని అన్నారు. ఈ సందర్భంగా కిందిస్థాయి అధికారులు చేసిన అక్రమా లకు మండల అధికారులు మూల్యం చెల్లించుకుంటున్నారని ఇకమీదట అలాంటి పరిస్థితి రాకుండా చూసుకోవాలని ప్రజలకు జవాబుదారీతనంతో అవినీతి లేకుండా పారదర్శకంగా పనిచేయాలని అధికారులను హెచ్చరిం చారు. ఈ సందర్భంగా ప్రజాదర్బార్లో వచ్చిన అర్జీలకు 15రోజుల్లో పరిశీలించి వీలున్నంతమేర పరిష్కరిస్తారని మిగిలిన అర్జీలను ఉన్నతాధికారులకు ముఖ్యమంత్రి డ్యాష్ బోర్డుకు పంపించి చర్యలు తీసుకుంటారని ఎమ్మెల్యే అన్నారు. ఈ ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, మండల ప్రత్యేక అధికారి, డియల్ డిఓ కె.శ్రీనివాసులురెడ్డి, పిఆర్ డిఇ శ్రీధర్ రెడ్డి, తహశీల్దార్ డి.మంజునాధరెడ్డి, ఎంపిడిఓ ఖాదరబీ, మండల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## కార్తీక మాసంలో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

బాపట్ల రూరల్, మేజర్న్యూస్: పర్యాటక కేంద్రమైన సూర్యలంక సముద్ర తీరానికి కార్తీక మాసంలో అధికంగా భక్తులు స్నానమాచరించడానికి వస్తారని వారికి అన్ని వసతులతో సౌకర్యాలు కల్పించాలని అన్నారు బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యుడు వేగేశన నరేంద్ర వర్మ. బాపట్ల మండలం సూర్యలంక సముద్ర తీరంలో పర్యటించిన బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు, బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు సలగల రాజశేఖర్ బాబు. బీచ్ డెవలప్మెంట్ గురించి కార్తీక మాసంలో సముద్ర తీరానికి వచ్చే భక్తులు ఏటువంటి ఇబ్బంది



లేకుండా చేయాల్సిన ఏర్పాట్లు గురించి అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఆర్.ఓ, ఎం.పీ.డీ.ఓ,డి.పి.ఓ, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

రేపల్లే, మేజర్న్యూస్: అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించుకోలేని వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో మేలు చేస్తుందని రాష్ట్ర మంత్రి అనగాని సత్య ప్రసాద్ సోదరులు అనగాని శివ ప్రసాద్ అన్నారు. బుధవారం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను స్వయంగా లబ్ధిదారులకు అందజేశారు.రేపల్లె పట్టణ 28వ వార్డు కు చెందిన హేమ నాగశ్రీ అనారోగ్యంతో బాధపడున్నా సందర్భంగా మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ దృష్టి కి తీసుకువెల్లగా వెంటనే మంత్రి చొరవ తీసుకుని వైద్య ఖర్చులు కొరకు అవసరమగు 6లక్షల ఎల్.ఓ.సి (సి.ఎం.ఆర్.ఎఫ్) లెటర్ ను హేమ నాగశ్రీ కీ అనగాని శివప్రసాద్ పత్రాని అందచేశారు.ఈ కార్యక్రమంలో నిజాంపట్నం జిల్లా పరిషత్



సభ్యులు నర్రా సుబ్బయ్య,తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు జి.పి.రామారావు, పంతాని మురళి ధరరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కారం కోసమే ప్రజా దర్బార్

వెలిగండ్ల, మేజర్న్యూస్: స్థానిక పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ప్రజాదర్బార్లో కనిగిరి శాసనసభ్యులు ముక్కు నరసింహారెడ్డి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని వీరి గ్రామాల్లో వచ్చిన అర్జీదారులను త్వరగా సమస్యలు పరిష్కరించాలని అధికారులను కోరారు. మీ అధికారి కూడా ప్రజలను ఇబ్బంది పెట్టకుండా తమ సమస్యలను విచారించి తక్షణ పరి




ష్కారం చేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సువర్ణ, ఎంపీడీవో అన్నమ్మ, స్పెషల్ ఆఫీసర్, అధికారులు, సర్పంచ్లు పాల్గొన్నారు.

## వివాహిత మహిళను హత్య చేసిన నిందితుడు అరెస్ట్

మార్టూరు, మేజర్న్యూస్: మండలంలోని రాజుపాలెం గ్రామానికి చెందిన వివాహితను హత్య చేసిన నిందితుడిని అరెస్ట్ చేసినట్లు మార్టూరు సీఐ ఏం శేషగిరిరావు తెలి పారు.సీఐ చెప్పిన వివరాలు ఇలా ఉన్నాయి. సుమారు 9 సంవత్సరాల క్రితం, మేరి అనే మహిళతో రాజుపాలెం గ్రామానికి చెందిన నాగండ్ల నాగేంద్ర బాబుతో వివాహం జరిగింది. వారికి ఇద్దరు పిల్లలు, తర్వాత మనస్పర్థలు రావడంతో 3 సంవత్సరాల నుంచి,మేరి ఆమె భర్త వేర్వేరుగా నివాసం ఉంటున్నారు, మేరి తన పిల్లలతో పాటు తన తల్లిదండ్రుల వద్ద నివాసం ఉంటుంది. అయితే రెండేళ్ల క్రితం మేరి పొగాకు పనుల నిమిత్తం తల్లిదండ్రులతో కలిసి నెల్లూరు జిల్లా ఆత్మకూరు మండలం డీసీ పల్లి గ్రామానికి వెళ్లగా, అక్కడ కొరిసపాడు మండలం యర్రబాలెం గ్రామానికి చెందిన నిందితుడు అయిన కండే ప్రసాద్తో పరిచయం ఏర్పడి వివాహేతర సంబంధంగా మారింది, ఏడాది క్రితం సదరు కండే ప్రసాద్ మృతురాలు అయిన మేరీని తీసుకొని వేరే ప్రాంతానికి వెళ్ళి ఇద్దరు కలిసి సహజీవనం చేశారు. సుమారు 2 నెలల క్రితం మేరి తండ్రికి కిడ్నీ వ్యాధి రావడంతో డయాలసిస్ చేయించవలసి రావడం వలన అప్పటి నుండి మృతురాలు,తన తండ్రిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తీసుకొని వెళ్ళి వచ్చుటకు సదరు కండే ప్రసాద్ని వదిలి, దేగరమూడి గ్రామంలో తన తల్లిదండ్రులతో కలిసి ఉంటుంది. కండే ప్రసాద్ మేరిని తన తల్లిదండ్రులను వదిలి తన వద్దకు రావాలని, లేకుంటే చంపేస్తానని బెదిరిస్తున్నాడు. ఈ క్రమంలో సదరు కండే ప్రసాద్ మేరీకి ఫోన్ చేసి తనతో రావాలని, లేకుంటే, చంపుతాను అని బెదిరించి రాత్రి 22.30 గంటలకు ముద్దాయి




కండే ప్రసాద్ మేరి ఇంటికి వచ్చి,ఆమెతో గొడ వ పడి తన వద్దకు రావడం లేదు అనే కోపంతో, ఆమె కళ్లలో కారం చల్లి,ఆమె తల, మెడ, వీపు, ఎడమ చేతిపై కత్తితో విచక్షణారహితంగా నరికి పారిపోయాడు. చికిత్స నిమిత్తం మొదట మార్టూరు గవర్నమెంట్ హాస్పిటల్లో ప్రధమ చికిత్స చేయగా, మెరుగైన చికిత్స నిమిత్తం గుంటూరు గవర్నమెంట్ హాస్పిటల్కి తరలించి, చికిత్స చేస్తుండగా మృతి చెందింది. సూరేపల్లి నాగరాజు ఫిర్యాది మేరకు మార్టూరు సిఐ ఏం.శేషగిరి రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ మేరకు మేదరమెట్ల బస్సు స్టేషన్ వద్ద నిందితుడిని అరెస్ట్ చేసి అద్దంకి కోర్టులో హాజరు పర్చారు. అనంతరం ఒంగోలు జైల్ తరలించారు. బాపట్ల జిల్లా ఎస్పీ సూచనల మేరకు, బాపట్ల డీఎస్పీ జి.రామాంజనేయులు పర్యవేక్షణలో దర్యాప్తు అధికారి మార్టూరు సిఐ శేష గిరీరావు, సిబ్బంది యు.కోటేశ్వరరావు, సుబ్బారావు గరుత్మంతుడు, పిసి.రమేష్ లతో కలసి ముద్దాయిని అరెస్టు చేయడం జరిగింది. హత్య నేరము జరిగిన 24 గంటల లోపు ముద్దాయిని అరెస్టు చేసి రిమాండ్కి పంపిన మార్టూరు సి.ఐ.శ్రీ ఏం.శేషగిరి రావుని జిల్లా ఎస్పీ, డీఎస్పీ అభినందించారు.

## మొక్కల సంరక్షణ కోసం 'ట్రీ గార్డ్'లు ఏర్పాటు

మార్టూరు, మేజర్న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు వారి ఆధ్వర్యంలో యంపిడిఓ, ఎమ్ఈవో కార్యాలయ సమీపంలో మొక్కల సంరక్షణ కోసం 'ట్రీ గార్డ్'లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యంఇఓ యంసిహెచ్ వస్త్రం నాయక్, క్లబ్ అధ్యక్షులు మద్దుమాల కోటేశ్వరరావు, కార్యదర్శి మాదాల సాంబశివరావు, మాజీ అసిస్టెంట్ గవర్నర్ ఇంటూరి ఆంజనేయులు, సభ్యులు వంకాయలపాటి శేషుబాబు, మాజీ




అధ్యక్షులు తాళ్లూరి సాంబశివరావు, షేక్ ఖాజా హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలు అమలు తీరుపై క్షేత్రస్థాయిలో కేంద్ర బృందం పర్యటన

బాపట్ల, మేజర్న్యూస్: కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా పేద ప్రజలకు లబ్ధి చేకూర్చడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు.కేంద్ర బృందం సభ్యులు ఎస్ శ్రీరామ్, పి లోహిత్ రెడ్డి బుధవారం కలెక్టరేట్ కు చేరుకుని జిల్లా జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. రేపల్లె, వేమూరు. సంతమాగులూరు, చుండూరు మండలాల లో ఈనెల 26వ తేదీ వరకు పర్యటిస్తామని తెలిపారు. క్షేత్రస్థాయిలో పర్యటన ద్వారా లబ్ధిదారులతో మాట్లాడి వివరాలు తెలుసుకుంటామన్నారు. అధికారులు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ పథకాల పని తీరుపై అనుబంధ శాఖల అధికారులతో స్థానిక జిల్లా సంయుక్త కలెక్టర్ చాంబర్లో ఆయన సమావేశం నిర్వహించారు. నిరుపేదలకు లబ్ధి చేకూర్చడానికే కేంద్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని జిల్లా సంయుక్త కలెక్టర్ అన్నారు. జాతీయ గ్రామీణ జీవనోపాదుల కొరకు కేంద్ర ప్రభుత్వం12 పథకాలను అమలు చేస్తుందన్నారు. నిరుపేదలకు జీవన ఉపాధి కల్పించి, వారి స్థితిగతులను మారుస్తాయన్నారు. కేంద్రం వెచ్చిస్తున్న నిధులు అర్హులైన ప్రతి పేదవానికి చేరాలని ఆయన సూచించారు. ఈ పథకాలను క్షేత్రస్థాయిలో పరిశీలించడానికి కేంద్ర బృందం బాపట్ల జిల్లాలో ఈనెల 26వ తేదీ వరకు పర్యటించనుందని తెలిపారు. 13 గ్రామాలను బృందం ఎంపిక చేసినట్లు వివరించారు. ఆ గ్రామాలలో జాతీయ గ్రామీణ ఉపాధి



హామీ పథకం పనులను పరిశీలిస్తారన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన, జాతీయ సామాజిక భద్రతా కార్యక్రమం, దేనదయాల్ అంత్యోదయ యోజన, ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన, సాన్సద్ ఆదర్శ గ్రామ యోజన, ప్రధానమంత్రి కృషి సీన్చయ్య యోజన, డిజిటల్ ఇండియా ల్యాండ్ రికార్డ్స్ మోడరేషన్ ప్రోగ్రాం, దీనదయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన, గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థల పనితీరు, సర్వే ఆఫ్ విల్ థిస్ అండ్ మ్యాపింగ్ విత్ ఇంప్రూధి ఇంప్రూవ్ధిజిడ్ టెక్నాలజీ ఇన్ విలేజ్ ఏరియా (స్వామిత్వ), పంచాయితీలను పరిశీలిస్తారన్నారు.కేంద్ర బృందం క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్న నేపథ్యంలో అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని పలుసూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, డి ఆర్ డి ఎ పి డి పి.పద్మ, డ్వామా పీడి విజయలక్ష్మి, డిపిఓ ప్రభాకర్, అనుబంధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# ఉమ్మడి ప్రకాశం జిల్లా స్కూల్ గేమ్స్ ఖో ఖో జట్లు ఎంపిక

పంగులూరు, మేజర్ న్యూస్: జిల్లా స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా యు-14,యు-17 సంవత్సరాల ఖోఖో క్రీడాకారులను ఎంపిక చేసినట్లు రాష్ట్ర ఖో ఖో సంఘ కార్యదర్శి మేకల సీతారామిరెడ్డి తెలిపారు. మండల కేంద్రం పంగులూరులోని మాగుంట సుబ్బరామిరెడ్డి బాచిన నారాయణమ్మ జూనియర్ కళాశాలలో యు-14, యు -17 సంవత్సరాల బాలబాలికలకు ఖో ఖో టీములను సెలక్షన్స్ నిర్వహించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా నలుమూలల నుండి సుమారు 200 మంది బాలురు 150 మంది బాలికలు ఈ సెలక్షన్స్ కు హాజరయ్యారు. ఖో ఖో లో వారి ప్రావీణ్యంను పరిశీలించి టీముకు 12 మంది చొప్పున నాలుగు టీములకు 48 మంది క్రీడాకారులను ఎంపిక చేసినట్లు రాష్ట్ర ఖో ఖో కార్యదర్శి మేకల సీతారామి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బి కాశీ విశ్వనాధ రెడ్డి, పిడి కే హనుమంతరావు, పి ఈ టి వి రఘుబాబు, పిఈటి సావిత్రమ్మ పిడి రమాదేవి, ప్రకాశం జిల్లా జట్టు కోచ్ లక్ష్మీనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఎంపికైన క్రీడాకారులను జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ హాజిరా బేగం, కళాశాల ప్రిన్సిపాల్ మేకల ఉషా రెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రావూరి రమేష్, రోటరీ క్లబ్ బాధ్యులు చిలుకూరి వీరరాఘవయ్య, నాయకులు బాచిన చౌదరి బాబు, రాయిని వెంకట సుబ్బారావు క్రీడాకారులను అభినందించారు. రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలలో విజయం సాధించి జిల్లాకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాయామ ఉపాధ్యాయ సంఘ ఉపాధ్యక్షులు వై శీనయ్య, పోలినేని కోటేశ్వరరావు, ఆర్ రామ్మోహన్‌రెడ్డి, పిడి గురవయ్య, సుబ్రహ్మణ్యం, చిట్టి, మమత క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఏపి ప్రభుత్వ నర్సస్ అసోసియేషన్ జిల్లా ఎన్నికలు ఏకగ్రీవం



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ గవర్న మెంట్ నర్సస్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. ఎన్నికల అధికారి బిసి. మాల కొండయ్య, అసిస్టెంట్ రిజిస్ట్రార్, కోఆపరేటివ్ డిపార్ట్మెంట్ దీర్ఘకాలంగా గవర్నమెంట్ నర్సస్ అసోసియేషన్ ఎన్నికలు జరగక, నిర్వర్యమైన అసోసియేషన్‌కి ప్రస్తుత గవర్న మెంట్‌లో ఎన్నికలను నిర్వహించారు. నిర్వహణ బాధ్యత కో ఆపరేటివ్ డిపార్ట్మెంట్ అప్పగించగా, అన్ని జిల్లాలో బుధవారం ఎన్నికలను జరిపారు. దానిలో భాగంగా ప్రకాశం జిల్లాలో నర్సస్ యూనియన్‌ను 324 సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారి వివరణ ప్రకారం ప్రెసిడెంట్‌గా మోపిదేవి ఉదయ లక్ష్మి, వైస్ ప్రెసిడెంట్‌గా కే.సుజాత, సెక్రటరీగా కొత్తపల్లి మంజేష్, ట్రెజరర్‌గా మండవ సుజాత, ఎక్సక్యూటివ్ మెంబెర్స్‌గా డి.నాగరాజా కుమారి, బి.వీరా మలక్ష్మి, యం.మహేష్‌లును ఎన్నుకున్నారు.

## ఒంగోలులో క్యారెట్ లైన్ గోల్డ్, డైమాండ్ స్టోర్ ప్రారంభం



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని కర్నూల్ రోడ్డులోని శుభమస్తు షాపింగ్ మాల్ పక్కన బుధవారం క్యారెట్ లైన్ గోల్డ్ అండ్ డైమాండ్స్ షో రూము అట్టహాసంగా ప్రారంభం అయ్యింది. క్యారెట్ లైన్ రీజనల్ మేనేజర్ నవదీప్, పార్టనర్స్ కృష్ణ మోహన్, శ్రీనివాసరావు, సస్యలు అతిథిలుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ లైట్ వెయిట్ జ్యూవెలరీ అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలియజేశారు. ఏపిలోనే ఒంగోలులో 13వ బ్రాంచ్ నెలకొల్పినట్లు తెలియజేశారు. రూ 10 వేల నుండి డైమాండ్ ఆభరణాలు, చెవి కమ్మలు, ఉంగరాలు, బ్యాంగిల్స్ అందుబాటులో ఉన్నాయి. పాత బంగారం మార్చుకునే అవకాశం కూడా కల్పించినట్లు తెలియజేశారు. టాటా కంపెనీకి చెందిన క్యారెట్ లైన్ ఒంగోలులో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. షో రూంలో కల్పించిన పలు అవకాశాలను జిల్లా ప్రజలు విచ్చేసి సద్వినియోగం చేసకొని బంగారు ఆభరణాలు, డైమాండ్స్ కొనుగోలు నిర్వహకులు కోరారు.

# పంచాయతీరాజ్ అతిథి భవనంపై అధికారుల నిర్లక్ష్యం

### వివరణ తప్ప స్పందనలేని అధికారులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్ పురంలోని ప్రభుత్వ కార్యాలయాల సమీపంలో మండలపరిషత్ కార్యాలయం వెనుక ఉన్న ప్రభుత్వ పంచాయతీరాజ్ అతిధి భవనం గురించి మండల అధికారులు నిర్లక్ష్యవైఖరి ప్రదర్శిస్తూ ఎటువంటి మరమ్మతులు చేపట్టకపోవడం గమనార్హం,నేటిదినపత్రిక సూర్యలో శిథిలావస్థలో ప్రభుత్వ పంచాయతీరాజ్ అతిథిభవనం కథనాన్ని ప్రచురించడంతో జిల్లా ఉన్నతాధికారులు మండల అధికారులను పరిశీలించి నివేదిక వివరణ ఇవ్వాలని సూచించగా వెంటనే 15రోజుల్లో మరమ్మతు పనులు చేపడతామని తెలిపి కనీసం రెండుమాసాలు దాటినా ఇంతవరకు చర్యలు తీసుకున్న దాఖలాలులేవు.ఇప్పటికైనా అధికారులు స్పందించి పంచాయతీరాజ్ అతిధిభవనం ఆవరణలో పిచ్చిమొక్కలు తొలగించి భవనానికి మరమ్మతులు చేపట్టి ఆధునీకరణ చేసి లక్షల రూపాయల విలువైన ఫర్నీచర్ చెడిపోకుండా చూడాలని అంతేకాకుండా భవనం పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టి వినియోగించుకునే విధంగా స్థానిక అధికారులు చర్యలు తీసుకునేలా జిల్లా ఉన్నతాధికారులు దృష్టి పెట్టి పంచాయితీరాజ్ అతిధి భవనం ఆధునీకరణ చేపెట్టాలని పలువురు కోరుతున్నారు.

## 29న మెగా జాబ్ మేళా



అద్దంకి మేజర్ న్యూస్: రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సహకారంతో అసిస్ట్ మరియు నిపుణ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఈనెల 29న అద్దంకి పట్టణంలోని కామేపల్లి కళ్యాణమండపం నందు నిర్వహిస్తున్నట్లు పురపాలక కమిషనర్ రవీంద్ర తెలిపారు. జాబ్ మేళా కార్యక్రమాన్ని తొలుత ఆర్ అండ్ బీ బంగ్లా ఆవరణలో ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేసినప్పటికీ అనివార్య కారణాల నేపథ్యంలో కామేపల్లి కళ్యాణ మండపం వద్దకు మార్చినట్లు వెల్లడించారు. ఈ జాబ్ మేళాలో 1000 మందికి పైగా ఉద్యోగ కల్పనతో 25 కంపెనీలు పాల్గొననున్నాయన్నారు.10వ తరగతి నుండి పీజీ వరకు చదువుకున్న యువతీ యువకులు ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ రవీంద్ర తెలిపారు.

## నవంబర్ 24న ఒంగోలులో 68 బౌద్ధ దమ్మ దీక్ష ఉత్సవం

### ది బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా బృందం కరపత్రం ఆవిష్కరణ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ది బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా ప్రకాశం జిల్లా శాఖ వారి ఆధ్వర్యంలో కరపత్ర ఆవిష్కరణ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి టిబిఎస్‌ఐ ప్రకాశం జిల్లా అధ్యక్షులు ఈ.మహేష్‌నాగ్ అధ్యక్షత వహించారు. ఏపిటిబిఎస్‌ఐ రాష్ట్ర అధ్యక్షులు వై. హరి బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.కె బోధి, టిబిఎస్‌ఐ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు ఈ. నాగేశ్వరరావు, టిబిఎస్‌ఐ ప్రకాశం జిల్లా అడ్వైసరీ ప్రెసిడెంట్ గురవయ్యలు ముఖ్య అతిధులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒంగోలు కేంద్రంగా నవంబర్ 24 ఆదివారం 2024న 68వ బౌద్ధ దమ్మ దీక్ష ఉత్సవం జరగనున్నందున్న రాష్ట్రవ్యాప్తంగా వేలాదిమంది తరలివచ్చి ఈ ఉత్సవాన్ని జయప్రదం చేయవల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమానికి బిటిఏ రాష్ట్ర నాయకులు పి. వెంకట్రావు, బి.నాగేంద్ర వదన్(ఎంఈవో), డా. సిహెచ్ సుధాకర్, సిహెచ్ సుధీర్ డిపిఆర్ సుధాకర్, జీ. హరిప్రసాద్, రంగారావు, జీ. నాగేశ్వరరావు, బి. రాజేష్, సిహెచ్ బాబు, కె. అజయ్ బాబు, కె.రామకృష్ణ, కె.అనిల్, యు.ఆనంద్‌సాయి, కె.శ్రీనివాసులు, జీ. రామాంజనేయులు, డి. ప్రకాశం, జాలరామయ్య, ప్రేం చంద్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.




# ఆక్రమణకు గురైన స్మశానం, వాగు పోరంబోకు స్థలం




**అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన స్థానికులు**

**తాసిల్దార్, మున్సిపల్ కమిషనర్లకు వినతి పత్రాలు అందజేత**

చీమకుర్తి, మేజరన్యూస్: చీమకుర్తి క్రిస్టియన్ పాలెం మాదిగల స్మశాన వాటిక, వాగు పోరంబోకు స్థలం అక్రమణకు గురైన విషయం తెలిసిందే. అక్కడి స్థానికులే కొంతమంది స్మశాన భూమిని సైతం వదలకుండా పశుగ్రాస పెంపకం కూడా చేయసాగారు. సుమారు 4.56 ఎకరాల స్మశానం మరియు వాగు పోరంబోకు స్థలాన్ని చనిపోయిన శవాలను పూడ్చేందుకు సెంటు భూమి కూడా లేకుండా అక్రమించిన పరిస్థితి. గత ప్రభుత్వం లోని స్థానిక నాయకుల అండతో భూభకాసురులు, అధికారులకు ముడుపులు ఆశ చూపి కొంతభాగాన్ని ఆక్రమించినట్లు ఆరోపణలు కూడా ఉన్నాయి. సదరు స్మశాన వాటిక, వాగు పోరంబోకు స్థలానికి సంబంధించిన సమాచారం యొక్క పత్రాలను స్థానికులు సమాచార హక్కు చట్టం ద్వారా అధికారుల నుండి సేకరించి చీమకుర్తి నగరపాలక సంస్థ కమిషనర్, చీమకుర్తి తాసిల్దారును కలిసి తమకు కేటాయించిన స్మశానం మరియు వాగు పోరంబోకు స్థలాన్ని, అక్రమణదారుల నుండి కాపాడాలని , జంగిల్ క్లియరెన్స్ చేసి, రీ సర్వే జరిపించి చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి సదరు భూమికి కబ్జాల నుండి భద్రత కల్పించాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాటిపండ్ల బిక్షాలు, కర్ణ ప్రసాదు, ప్రేమ్ కుమార్, పాకాల శ్రీను, పోలరాజు, పాటిబండ్ల జక్రయ్య, వంశి, శివ,మల్లవరపు రాజు, మరియదాసు, బక్క యెహోషువ, ఇంజాపల్లి యోహాను, కోటయ్య, యోహాను మరియు క్రిస్టియన్ పాలెం యువత పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్‌కి స్థలం కేటాయించాలి



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలోని కలం కార్మికులు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు సంయుక్తంగా కలిసి ప్రెస్ క్లబ్ కార్యాలయానికి ప్రభుత్వం స్థలం మంజూరు చేయాలని కోరుతూ స్థానిక ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శేషు ఆధ్వర్యంలో కేటాయించాలని స్థానిక పాత్రికేయులుతో కలిసి బుధవారం వినతి పత్రం సమర్పించారు. గత ప్రభుత్వం పత్రిక విలేకరులకు మంజూరు చేసిన స్థలాలను కూడా ప్రభుత్వ నిర్మాణాల కోసం స్వాధీనం చేసుకొని ప్రత్యామ్నాయ మార్గం చూపక పోగా జిల్లా కలెక్టర్ జిల్లా మంత్రి ఇచ్చిన ఆదేశాలను కూడా పరిగణలోకి తీసుకోకుండా విలేఖరులకు న్యాయం చేకూర్చలేదు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం చేపట్టిన తర్వాత ప్రెస్ క్లబ్ కార్యాలయానికి స్థలము కేటాయింపు చేస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు నియోజకవర్గ ఇన్చార్జ్ ఎరిక్షన్ బాబు ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు సిద్ధంగా ఉన్న తరుణంలో బుధవారం స్థానిక తహసిల్దార్ శ్రీనివాసరావుకు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు.

## ప్రజా సమస్యలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలి



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: స్థానిక తాసిల్దార్ కార్యాలయాన్ని బుధవారం మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్ తనిఖీ చేశారు. కార్యాలయానికి సంబంధించిన రికార్డులను పరిశీలించి ప్రతి ఫైల్‌ను జాగ్రత్తగా భద్రపరిచే విషయంలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని తాసిల్దార్‌కి సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కిన్నెర శాంతి, డిప్యూటీ తాసిల్దార్ సాలమ్మ, వీఆర్వోలు, సర్వేర్లు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం పక్కనే ఉన్న రైతు భరోసా కేంద్రాన్ని పరిశీలించారు. రైతులకు అందించే ఎరువులు, విత్తనాలు రైతులకు అందించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏఏఏ విశ్వనాథ్, శివ నాయక్ పాల్గొన్నారు.

## పోలీసుల ఉచిత రక్తదాన శిబిరం



మార్కాపురం, మేజర్‌న్యూస్: పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు పురస్కరించుకొని స్థానిక తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపం నందు మార్కాపురం పోలీసులు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. ఈ సందర్భంగా కాలేజీ విద్యార్థులు రాజకీయ నాయకులు పలువురు ఈ శిబిరంలో పాల్గొని రక్తదానం అందజేశారు. స్థానిక తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో స్థాని క కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు 25 మంది పాల్గొని రక్తదానం అందజేశారు. ఈ చివరనందు పోలీసులు కూడా పాల్గొనే రక్తదానం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ సుబ్బారావు, పట్టణ ఎస్సై సైదా బాబు, స్థానిక రూరల్ ఎస్సై అంకమ రావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సచివాలయం సిబ్బంది సమయపాలన తప్పక పాటించాలి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండలంలో సచివాలయ సిబ్బంది సమయపాలన కొంతమంది పాటించడం లేదని ఇటీవల సూర్య దినపత్రికలో ప్రచురించిందని మరోసారి అటువంటి పొరపాటు జరగకుండా ప్రభుత్వం కేటాయించిన సమయం వరకు ఉండి విధులు చేపట్టాలని ఎంపీడీవో ఎంవి రమణమూర్తి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని చింతలపాలెం చిరుకురుపాడు గ్రామాల్లో సచివాలయ సిబ్బందితో ముఖాముఖి కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సచివాలయంలో 11 శాఖలు తప్పనిసరిగా బయోమెట్రిక్ వేసి ఉండాల్సిందే అని అన్నారు. అయితే మండలం కేంద్రంలో జరిగే సమావేశాల్లో ఆయా శాఖ అధికారులు హాజరవుతారు తప్ప మిగిలిన వారు గ్రామంలో ఉన్న సచివాలయంలోనే ఉండి విధులు చేపడితే అప్పుడు ఆ గ్రామ ప్రజల్లో నమ్మకం ఏర్పడుతుందని ఎంపీడీవో ఈ సందర్భంగా తెలిపారు కానీ ప్రస్తుతం కొంతమంది బయోమెట్రిక్ వేసి వెళ్ళిపోతున్నారని ఆరోపణలు వస్తున్నాయని అలా జరగకుండా జాగ్రత్తలు పడాలని ప్రతి సచివాలయం సిబ్బందిపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్టు తనిఖీలు కూడా ఉంటాయని పొరపాటు జరగకుండా సరిదిద్దుకునే విధంగా విధులు చేపట్టాలన్నారు. అనంతరం సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించినట్టు ఆయన తెలిపారు. వీరి వెంట ఈవోఆర్‌డి పంచాయతీ కార్యదర్శి కిషోర్, సచివాలయ సిబ్బంది, జరుగుమల్లి ప్రాథమిక వైద్యాధికారి కావ్య పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అవగాహన తప్పనిసరి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సీజనల్ వ్యాధుల పట్ల గ్రామాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కే.బిట్రగుంట పంచాయతీ కార్యదర్శి షేక్ షఫీ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని కే.బిట్రగుంట గ్రామ సచివాలయంలో ఆరోగ్య సూత్రాలపై అవగాహన కార్యక్ర మం చేపట్టారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి షఫీ మాట్లాడుతూ మండల ఎంపీడీవో ఆదేశాల మేరకు గ్రామాలలో ఆరోగ్యంపై సీజన్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గ్రామంలో క్లస్టర్‌గా ఏర్పాటు చేసి పంచా యతీ కార్యదర్శితో పాటు సచివాలయ సిబ్బంది, ఆరోగ్య, అంగన్వాడి కార్యకర్తలు ఈ కార్యక్రమం లో విధిగా పాల్గొని విజయవంతంగా చేపట్టాలన్నారు. ప్రధా నంగా గ్రామాల్లో మురుగునీరు నిల్వ ఉండకూడదన్నారు పారిశుద్ధ్య కార్యక్ర మాలు చేపట్టాలన్నారు. ప్రధానంగా సీజనల్ పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు. నీటి కుంటలో నీళ్లు నిలువ ఉన్నచోట ఎబేట్ ద్రావణంతోపాటు ఆయిల్ బాల్స్ వేయాల న్నారు ఆరోగ్య కార్యకర్తలు గ్రామాల ప్రజలకు అందుబాటు లో ఉండి గ్రామాల్లో ఎప్పటికప్పుడు సమాచారాలు అందిం చాలన్నారు. మురుగునీటిని తొలగిం చిన తర్వాత ఆ ప్రదేశం లో తప్పనిసరిగా బీజింగ్ పౌడర్ చెల్లించే విధంగా కృషి చేస్తాన న్నారు. ఈ కార్యక్రమంలో సచి వాలయ సిబ్బంది, సం దీప్, ప్రశాంత్, అంగన్వాడి కార్యకర్తలు, ఆరోగ్య కార్య కర్తలు పాల్గొన్నారు.

# రైతులందరూ సమగ్ర సస్యరక్షణ పద్ధతులు అవలంబించాలి



రేపల్లే, మేజర్‌న్యూస్: రైతులందరూ సమగ్ర సస్యరక్షణ పద్ధతులను అవలంబించి మంచి దిగుబడిని పొందాలని మార్టూరు వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు జి శ్రీనివాసరావు అన్నారు బుధవారం మండల పరిధిలోని బేతపూడి,ఉప్పుడి, కామరాజుగడ్డ పంచాయతీ లలో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ సాగు పద్ధతులలో భాగంగా వేసవి లేదా దమ్ము సమయంలో పొలం గట్లను చెక్కించాలని వాటి పరిమాణాన్ని తగ్గించాలని గట్లపై కలుపు మొక్కలను తీసివేయాలి అని తెలిపారు. అవకాశం ఉన్నంతవరకు ఒక ప్రాంతంలో నాట్లు ఒకేసారి వేసుకోవాలని ప్రతి ఎనిమిది అడుగులకు 12 అంగుళాలు బాటలు తీయాలని వివరిం చారు. అదేవిధంగా యాంత్రిక పద్ధతులలో భాగంగా పొలా ల్లో ఎలుక బోనులను బుట్టలను ఉపయోగించి పైరు తొలి దశలోని ఎలుకలు నియంత్రించాలని సూచించారు. ఎలుకల బోరీలలో పొగ యంత్రాన్ని ఉపయోగించి పొగ పెట్టి చంపాలని తెలిపారు. రసాయన పద్ధతులలో భాగంగా 100 గ్రాములు విషపు ఎర్ర తయారీకి రెండు గ్రాములు 96 గ్రాములు నూకలు రెండు గ్రాములు నూనె కలిపి సజీవ బొరియకు 10 గ్రాములు చొప్పున బూంది పొట్లాలుగా పెట్టాలని వివరించారు ఈ కార్యక్రమంలో బేతపూడి పంచాయతీ కార్యదర్శి డి పుష్ప కుమారి, సిహెచ్ అనూష,వి.ఆర్.ఓ వెంకటేశ్వర్లు, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు రాయల్ బాబు, ప్రసాద్, హిమబిందు, పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు

# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలి



తర్లుపాడు, మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు కొందరు కేటుగాళ్లు ఆన్లైన్ మోసాలకు పాల్పడుతూ సైబర్ నేరాలు చేస్తున్నారని తర్లుపాడు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై బ్రహ్మనాయుడు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హ్యూమన్ రైట్స్ కమిషన్ పేరుతో కొన్ని అనుబంధ సంస్థల అధికారులమని కాల్స్ చేసే వ్యక్తుల పట్ల అప్రమత్తంగా వ్యవహరిస్తే సైబర్ నేరాలకు గురికాకుండా ఉండవచ్చని అన్నారు. కొందరు కేటుగాళ్లు ఫేక్ వెబ్సైట్లు ఐడి కార్డులు, సోషల్ మీడియా గ్రూపులు సృష్టించి వ్యక్తుల పర్సనల్ డేటాను వారి బ్యాంకు వివరాలను సేకరించి మేము ఫలానా సంస్థల అధికారులమని ఫోన్ చేసి మీరు ఫలానా తప్పు చేశారని కేసు నమోదు చేస్తామని బెదిరింపులకు గురి చేసి డబ్బులు ట్రాన్స్ఫర్ చేయాలని డిమాండ్ చేస్తారు. ఇలాంటి కేటుగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకున్నట్లయితే వారి భారీ నుండి రక్షణ పొందవచ్చని అన్నారు. ముందుగా మనకు వచ్చిన సమాచారం నిజమైనదా కాదా అని నిర్ధారించుకొన్న తర్వాత అది ఫేక్ అని తెలిస్తే తర్లుపాడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయండి.

## హైస్కూల్‌ను డిప్యూటీ డిఈవో తనిఖీ



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మార్కాపురం డిప్యూటీ డీఈవో ఎ.చంద్ర మౌళి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో గత సంవత్సరంలో జరిగిన సంఘటన పై విద్యార్థులను ఉపాధ్యాయులను విచారణ చేసారు. అనంతరం పాఠశాల పరిసరాలను, తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వసతులు, సౌకర్యాలను తెలుసుకున్నారు. పాఠ్యాంశాలలోని అంశాలపై విద్యార్థుల సామర్థ్యాన్ని, ఉపాధ్యాయుల పనితీరును పరీక్షించారు. విద్యార్థులను కొన్ని ప్రశ్నలు అడిగారు. పదవ తరగతి చదువుతున్న ప్రతి విద్యార్థి ఈ సంవత్సరం జరిగే పబ్లిక్ పరీక్షలలో 600 మార్కులకు 600 తెచ్చుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో శామ్యూల్ జాన్, ఇందిర ప్రసాద్, ఇంచార్జీ ప్రధానో పాధ్యాయుడు శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## తూమాడులో రెవెన్యూ సదస్సులు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామాలలో రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేయాలని ఉద్దేశంతో గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మార్వో బి.జనార్ధన్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని తూమారు గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సుకు 20 అర్జీలు వచ్చాయని వాటిని క్షుణ్ణంగా పరిశీలించి వీలైనంత త్వరలో ఆ సమస్యను పరిష్కరిస్తామ న్నారు. భూ సమస్యలు పరిష్కారం కావాలంటే రెవెన్యూ సదస్సు ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయని మరోసారి గుర్తు చేశారు. ఈ సదస్సులో విఆర్వో శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన అభ్యర్థులు ఐటిఐ కాలేజీలో చేరుటకు దరఖాస్తులు

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ నిజాంపట్నం ఐటిఐ కాలేజ్ నందు అడ్మిషన్ 20 24 మొదటి, రెండవ, మూడవ, మరియు నాల్గవ విడత కౌన్సెలింగ్ అనంతరం మిగిలిన ట్రేడ్ల నందు ఖాళీలలో చేరుటకు అర్హులైన అభ్యర్థులు ఆన్లైన్ (వెబ్సై ట్, ఐటిఐ, ఆఫ్, గోవి, యు)) ద్వారా త మ దరఖాస్తులను ఈ నెల 21, తేదీ నుం డి 26వ తేదీ రాత్రి 11 గంటల 59 నిమి షాల లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ప్రభుత్వ ఐటిఐ నిజాంపట్నం ప్రిన్సిపాల్ ఎస్.సుధాకర్ బాబు తెలిపారు. పూర్తి వివరాలు కోసం 9849479524 నెంబర్‌కి ఫోన్ ద్వారా సంప్రదించాలని ఆయన కోరారు.

# పాస్టర్లకు ఘన సన్మానం



కురిచేడు, మేజర్‌న్యూస్: మండల పాస్టర్ల యూనియన్ ప్రెసిడెంట్ సుందర్ రావు ఆధ్వర్యంలో బుధవారం కురిచేడులోని చర్చి నందు జరిగిన మండల పాస్టర్ల సమావేశంలో మండల పాస్టర్లను పాస్టర్ల ప్రేయర్ ఫెలోషిప్ తరపున సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ వాక్య పరిచర్య చేశారు. దేవుని మహిమ గురించి వాక్యం వివరిస్తూ ప్రజలను భక్తి మార్గంలో నడిపించవలసిన బాధ్యత పాస్టర్లుగా మనకు ఉందని తెలియజేశారు. అనంతరం మండల ప్రెసిడెంట్ జి.సుందరరావు, వైస్ ప్రెసిడెంట్ డి.కోటేశ్వరరావు వాక్య పరిచర్య చేసిన పాస్టర్ షాలేము రాజు సన్మానించినారు. వాక్య పరిచర్య చేసిన పాస్టర్ యేసుదాసుకి (తూర్పు వీరయపాలెం, దర్శి), సెక్రటరీ జె.ఇశ్రాయేలు, వైస్ సెక్రటరీ టి.సురేష్ బాబు సన్మానించారు. జమ్మలముడి నాగయ్య తెలుగు బాప్టిస్ట్ సీనియర్ పాస్టర్ వారిని కూడా సన్మానించారు. బుధవారం నుండి కురిచేడు పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ కొనసాగుతుంది కురిచేడు మండల పాస్టర్స్ అధ్యక్షులు గండి సుందరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పాస్టర్స్ దైవ సేవకులు అందరూ పాల్గొన్నారు.

# రసాభసగా మండల సర్వసభ్య సమావేశం



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: పాఠశాలలు తనిఖీలు నామ మాత్రమే తప్ప, క్షేత్రస్థాయిలో ఎంఈఓ డాంగే షరీఫ్ పనితీరు అంతంత మాత్రమే గానే ఉందని జడ్పిటిసి అక్కి దాసరి ఏడుకొండలు, గొట్లగట్టు ఎంపిటిసి ఉడుముల రామనారాయణరెడ్డి, వద్దిమడుగు సర్పంచ్ పీ పిచ్చయ్యలు ధ్వజమెత్తారు. బుధవారం స్థానిక మండల పరిషత్తు సమావేశపు హాలులో ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. పలు పాఠశాలల్లో ఉపాధ్యాయులు సమయపాలన పాటించడంలేదని, సిద్దవరంలో ప్రాథమిక పాఠశాల మూత పడే దశలో ఉందన్నారు. పంచాయతీలలో ఎన్ ఆర్ ఈజీఎస్ పనులు మంజూరకు తీర్మానం లేకుండానే ఆమోదించడంపై ఎంపీటీసీ రామనారాయణ రెడ్డి, ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణలు మండిపడ్డారు. గనివానిపాడు ఎస్సీ కాలనీలో విద్యుత్ తీగలు దెబ్బతిని కిందకు వేలాడు తున్నాయని, వీటి స్థానంలో కొత్తవి ఏర్పాటుచేయాలని అధికారులను కోరిన ఇప్పటికి పట్టించుకోలేదని సర్పంచ్ పాలూరి లక్ష్మీ వెంకటేశ్వర్లు ఆందోళన వ్యక్తం చేశారు. మండలంలో సాగర్ నీటి సరఫరా అస్తవ్యస్తంగా ఉందని, నెలలు తరబ డి నుంచి నీటి సరఫరా నిలిచిపోయిందని వైస్ ఎంపీపీ మెట్టు వెంకట్రెడ్డి ఆరోపించారు. సంబంధిత అధికారి కూడా మండల సమావేశానికి హాజరు కావకపోవడం ఏమిటని ప్రశ్నించారు. సమస్యను ఉన్నత అధికారులకు నివేదిస్తానని ఎంపీడీవో ఈశ్వరమ్మ సమాధానం చెప్పారు. గార్లేదిన్నె గ్రామంలో హార్టికల్చర్ మొక్కల మంజురలో అవకతకలు జరిగాయని, విచారణ చేపట్టాలని ఎంపీటీసీ రామనారాయణరెడ్డి, సర్పంచ్ కొండయ్యలు కోరారు.ఈ సమావేశంలో ఏవో ప్రసన్న రంగ లక్ష్మి, పొదిలి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని సుధా మారుతి, వెలుగు ఏపీఎం బి సుధాకర్ రావు, హౌసింగ్ ఏఈ బాలునాయక్, విద్యుత్ ఎల్ఐ సామ్యేల్, ఎన్ఆర్ఈజీఎస్ ఈసీ ఈశ్వరి దేవి, పి ఆర్ ఏ ఈ శ్రీనివాస్ రెడ్డి, పొదిలి ఆర్టీసీ అసిస్టెంట్ డిఎం ధనలక్ష్మిలు ఆయా శాఖల పనితీరుపై సమీక్షించారు.

# పేద విద్యార్థుల అభివృద్ధే, రజక సేవా సంక్షేమ సంఘం లక్ష్యం



పొదిలి, మేజర్‌న్యూస్: పేద విద్యార్థుల అభివృద్ధి కోసం రజక సేవా సంక్షేమ సంఘ లక్ష్యమని ఆ సంఘం ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షుడు దేవలూటి శంకర్ అన్నారు. నిరుపేద కుటుంబాలు అభివృద్ధి చెందాలంటే కేవలం విద్య వల్లనే అది సాధ్యం అవుతుందని, గమనించి రజక వృత్తిదారుల వారి కుటుంబాలకు చెందిన పేద విద్యార్థులకు ఉన్నత విద్యా అవకాశాలు కల్పించి అభివృద్ధి చెందే దిశ వారికీ ప్రోత్సహక బహుమతులను అందిస్తున్నది తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో గత ఉన్నత విద్య అవకాశాలు కల్పించి అభివృద్ధి చెందే దిశగా వారికి ప్రోత్సాహక బహుమతులు అందింస్తున్నామని కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి లో ప్రతిభ మెరిట్ ఆధారంగా మంచి మార్కులు సాధిస్తున్న రజక, పేద, తల్లి లేదా తండ్రి లేని విద్యార్థులకు, పేద విద్యార్థులకు అట్టడుగునా రజక కుటుంబాల విద్యార్థిని విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం, వారి అభ్యున్నతి కోసం పాటు పడుతుందన్నారు. తల్లిదండ్రులు లేని వారి విద్యోన్నతి కోసం మరియు సంక్షేమం కోసం, తదితర విద్యా సేవాకార్యక్రమాలు చేస్తున్నట్లు వారి సహాయ సహకారాలను సహృదయంతో అందించాలని దేవలూటి శంకర్ కోరారు. వివిద ప్రభుత్వ ఉద్యోగస్తులు, ఉపాధ్యాయుల, పెన్షనర్స్ ఆధ్వర్యంలో రజక విద్యా సేవా సంక్షేమ సంఘం తరుపున అనేక సేవా కార్యక్రమాలు చేయబోతునట్లు ప్రతి ఒక్కరూ వారి సహాయ సహకారాలను అందించాలన్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల అధ్యక్షులు రజకులు అనేక ప్రాంతాలలో, జిల్లాలలో వెనుకబడి ఉన్నారని తల్లి దండ్రులు లేని పిల్లలు పేదరికం కారణంగా ఉన్నత విద్యలు చదవలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. అటువంటి విద్యార్థులకీ మా సంస్థ చేయూతని అందిస్తుందని పూర్తి సమాచారం కోసం 8096646072, 6304330529 నెంబర్ల ను సంప్రదించాలన్నారు.

## ఏల్చూరులో పొలం పిలుస్తోంది కార్యక్రమం



సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండ లంలోని ఏల్చూరు గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని వ్యవ సాయ శాఖ అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి అంజిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు ముఖ్యంగా రైతు లు నాటు వేసే ముందు నారు యొక్క చివరి కొనలను తొలగించి వేసుకున్న ట్లయితే కాండం తులసి పురుగు యొక్క భారీ నుండి పంటను రక్షించుకోవచ్చు అని తెలిపారు కాంప్లెక్స్ ఎరువులను దమ్ము సమయంలో మాత్రమే వాడాలని ఆయన రైతులకు సూచించారు వరి మిరప పంటలకు సంబంధించిన పలు సస్యరక్షణ చర్యలను రైతులకు వివరించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మాధురి వ్యవసాయ సహాయకులు రైతులు పాల్గొన్నారు

## శ్రీ చైతన్య విద్యార్థులకు నాసా కిట్స్ అందజేత



అద్దంకి, మేజర్‌న్యూస్: పట్టణంలోని బంగ్లారోడ్ నందు గల శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు నాసా కిట్స్ బుధవారం అందజేశారు. పాఠశాల ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ కె.రవీంద్రబాబు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ గైనకాలజిస్ట్ డా౹౹ఎ జైనబా చేతులుమీదగా విద్యార్థులకు నాసా కిట్స్ అందించారు. ఈసందర్భంగా ఆమె మాట్లడుతూ విద్యార్థినీ విద్యార్థులు ప్రతి ఒక్కరూ హైస్కూల్ స్థాయిలోనే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని అన్ని రంగాలలో మన దేశానికి అత్యున్నతమైన పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఏజీఎం అంజయ్య, కో-ఆర్డినేటర్ శ్రీనివాసులు, ఆర్.ఐ అనీల్‌కుమార్, వైస్‌ప్రిన్సిపాల్ అంజూమ్, డీన్ కోటయ్య, సి బ్యాచ్ ఇన్చార్జి గిరిబాబు, నాసా ఇంచార్జ్ బోయజ్, ఏవో నారాయణ స్వామి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాయితీతో వచ్చే శనగ విత్తనాలను సద్వినియోగం చేసుకోండి



పంగులూరు, మేజర్‌న్యూస్: 25 శాతం రాయితీతో శనగ విత్తనాలను రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయని రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి డి సుబ్బారెడ్డి అన్నారు. మండలంలోని కొండమూరు , జనకవరం గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సదస్సులో వ్యవసాయ అధికారి డి.సుబ్బారెడ్డి పాల్గొని మాట్లాడుతూ వరిలో వచ్చు తెగుళ్లు, పురుగులు గురించీ తెలిపి వాటి నివారణగురించి వివరించారు. శనగవిత్తనాలు 25%రాయితీపై సరఫరా గురించి తెలిపి అసరమైనవారు మీ రైతు సేవా కేంద్రం అధికారులను సంప్రదించవలెను తెలిపారు. ఈసమావేశంలో గ్రామ నాయకులు, రైతులు ఏఈవో ప్రభాకరరావు, వ్యవసాయ సహాయకుడు దినేష్, ఎంపీఈఓ సునీత మార్కెటింగ్ శాఖ వారు పశుసమర్ధకశాఖ వారు పాల్గొన్నారు.

## వరి సాగులో ఉల్లి కోడ్ నివారణకు నత్రజని వాడాలి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: రైతులు సాగు చేసిన వరిలో ఉల్లి కోడ్ ఎక్కవగా ఉందని నివారణకు నత్రజని వాడాలని మండల వ్యవసాయ అధికారి ఫరూక్ రైతులను కోరారు. ముండ్లమూరు మండలంలోని పులిపాడు, పెద్ద ఉల్లగల్లు గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయాధికారి ఎండి ఫరూక్ అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ద్వారా అమలవుతున్న పథకాలు, పంటల యాజమాన్యం, పురుగులు, తెగుళ్ల, పంట దశ, పోషక లోపాలు, నేషనల్ పెస్ట్ సర్వేలెన్స్ సిస్టమ్ గురించి వివరించారు. డి.ఆర్.సి వ్యవసాయ అధికారి వి.వి.శేషమ్మ మాట్లాడుతూ వరి, కంది, మినుము పంటలలో చేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్ధతుల గురించి, జీవన ఎరువులు, జీవ శిలీంధ్ర నాశినులు, ప్రస్తుత వర్షాలకు వివిధ పంటలలో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. అనంతరం వివిధ పంటలలో సమగ్ర యాజమాన్య పద్ధతుల గురించి శిక్షణా కరదీపికను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వి.ఎ.ఎ.ఆంజనేయులు, ఎం.పి.ఇ.ఓ షేక్ రజాక్, రావెప్ విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

## శివారు కాలనీలకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

– కమిషనర్‌కు సిపిఐ ఒంగోలు నగర సమితి వినతి –



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగర పాలక సంస్థ పరిధిలోని 41వ డివిజన్లో నివాసం ఉంటున్న సరళాదేవి నగర్ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని సిపిఐ ఒంగోలు నగర సమితి డిమాండ్ చేసింది. సిపిఐ ఆధ్వర్యంలో ఒంగోలు నగర మున్సిపల్ కమిషనర్ బుధవారం వినతిపత్రం అందజేశారు. అలాగే కాలనీ దగ్గరలో నిర్మించిన మరుగుదొడ్ల సముదాయాన్ని పునరుద్ధరణ చేయాలన్నారు. పారిశ్రామికవాడకు దగ్గరలో నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంక్ నుండి పైపులైన ద్వారా తాగునీరు అందించాలని కోరారు. కాలనీలో అంగన్వాడి కేంద్రం ఏర్పాటుచేయాలని, కాలనీలో వచ్చేస్తాడు అనేక సమస్యలు పరిష్కరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పుటూరి ప్రకాశరావు, ఎస్డి సర్దార్, కైలా అజయ్, టి.ఆనందరావు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## భార్యాభర్తల మధ్య గొడవ.. కాలువలో దూకిన భర్త

దర్శి, మేజర్‌న్యూస్: భార్య భర్తలు గొడవ జరగగా భర్త సాగర్ కాలువలో దూకిన సంఘటన బుధవారం దర్శిలో చోటు చేసుకుంది. వినుకొండ పట్నానికి చెందిన షేక్ రఫీ 14సంవత్సరాల క్రితం దర్శిపట్నానికి చెందిన షేక్ సాదియాను వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు పిల్లలు సంతానం. భార్య సాదియా భర్తకు తెలియకుండా చీటీ పాటలు నిర్వహించేది. ఈ క్రమంలో దర్శికి చెందిన షేక్ బాజీ అనే వ్యక్తి నాలుగు చీటీ పాటలు వేసి డబ్బులు చెల్లించలేదు. ఈ విషయం భర్తకు తెలిసి గత కొంతకాలం నుండి భార్యాభర్తల మధ్య గొడవ జరుగుతుంది. మధ్యాహ్నం షేక్ రఫీ తన భార్యకి వీడియో కాల్ చేసి నేను సాగర్ కాలువలు దూకుతున్నానని చెప్పి చెప్పులు, సెల్ ఫోను గట్టుపై పెట్టి సాగర్ కాలంలోకి దూకాడు. అతని కోసం వెతగా కనిపించలేదు.

## ఘనంగా ఇర్షాద్ జయంతి



దర్శి, మేజర్‌న్యూస్: జనసేన నాయకులు షేక్ ఇర్షాద్ లోటు తీరనిదని జనసేన నాయకులు వరికూటి నాగరాజు అన్నారు. దర్శి జనసేన నాయకులు వరికూటి నాగరాజు ముఖ్య అనుచరులు షైక్ ఇర్షద్ జయంతి సందర్భంగా దర్శిలో పలు కార్యక్రమాలలో నిర్వహించారు. నియోజవర్గ జనసేన నాయకులు, కనిగిరి నియోజకవర్గం పి.ఓ.సి వరికూటి నాగరాజు హాజరయ్యారు. దర్శి ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. పెద్ద కాలువ వద్ద ఉన్న వృద్ధాశ్రమ నందు వృద్ధులకు అన్నదానం చేశారు. అనంతరం పొదిలి రోడ్‌లోని వరికూటి నాగరాజు క్యాంప్ కార్యాలయం నందు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇర్షాధ్ తండ్రి మస్తాన్ షరీఫ్, సోదరుడు ఇమ్రాన్, దర్శి జనసేన నాయకులు గోగు వెంకటేశ్వర్లు, వేమ శ్రీనివాసరావు, వాళ్ల కోటి, పాశం వెంకటేష్, ఓబులాపురం ఏడుకొండలు, షేక్ రబ్బాని, వేమ శివప్రసాద్, నీలిశెట్టి ప్రభు, బండారు సుబ్బారావు, కాలువ లక్ష్మి, జాన్ పాల్, సందు జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## రెవిన్యూ సదస్సులో 120 అర్జీలు స్వీకరణ



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని యం.నిడమనూరు గ్రామంలో మండల తహసిల్దార్ ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన రెవిన్యూ సదస్సులో గ్రామ ప్రజల నుండి 120 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ఆంజనేయులు మాట్లాడుతూ గతంలో జరిగిన భూ సర్వేలో తేడాలు ఉంటే వచ్చిన దరఖాస్తుదారుల సమస్యలను 20 రోజుల్లో పరిశీలిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ మాధవి, ఆర్ఐ హనుమంతరావు, మండల సర్వేయర్ నందయ్య, వీఆర్వో మహేష్, సచివాలయం సర్వేయర్ ప్రసన్న కుమారి, గ్రామ ఉపసర్పంచ్ కాకుమను సుబ్బారావు, టిడిపి నాయకులు కాకుమాని శ్రీకాంత్, కాకుమాను రమణయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహిళా పక్షపాతి చంద్రబాబు

**- డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి -**



దర్శి, మేజర్‌న్యూస్: మహిళా పక్ష పాతి చంద్రబాబు అని ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట నిలబెట్టు కున్నాడని దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. రాష్ట్ర ప్రజలకు దీపావళి కానుకగా 3ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్ల పంపిణీకి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన బుధవారం జరిగిన కూటమి ప్రభుత్వ క్యాబినెట్ ప్రజలకు మేలు చేసే అనేక కీలక నిర్ణయాలు తీసుకోవడం మరోసారి కూటమి ప్రజా సంక్షేమ పాలనగా నిరూపణ అయిందన్నారు. బుధవారం డాక్టర్ లక్ష్మి ఒక పత్రిక ప్రకటనలో క్యాబినెట్ నిర్ణయాలపై ప్రజల నుండి హర్షం వ్యక్తం అవుతుందని ఆమె తెలిపారు. ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం దీపావళి నుండి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్‌లు ఇచ్చేందుకు ఆమోదం తెలపడం మహిళా పక్షపాత ప్రభుత్వంగా చెప్పవచ్చు అన్నారు.

ఇక గత వైసిపి పాలనలో జరిగిన ఇసుక దోపిడీని అరికట్టేందుకు ఉచిత ఇసుక విధానంలో సీఎన్జీ, జిఎస్టి చార్జీలను రద్దుచేసి పట్టా భూముల్లో ఎవరికి వారు ట్రాక్టర్లో ఇసుక తీసుకు వెళ్లేందుకు ఆమోదం తెలపడం ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధిలో ఒక మైలురాయిగా చెప్పవచ్చు అన్నారు. ఇక ఆలయ కమిటీ లో బ్రాహ్మణులు, నాయి బ్రాహ్మణులకు చోటు కల్పించడం, వెనుకబడిన వర్గాలకు ఇది ఒక తీపి కబురుగా ఆమె అభిప్రాయపడ్డారు.

ఇలా ప్రజల కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, సంక్షోభంలో నుండి అభివృద్ధి వైపు రాష్ట్రాన్ని పరుగులు తీయిస్తూ ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్నారన్నారు. ఇందులో భాగంగానే క్యాబినెట్ నిర్ణయాలు ఉన్నాయని డాక్టర్ లక్ష్మి వివరించారు.

# ఎస్‌బిఐ రుణాలు, కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలి






## ఒంగోలులో బ్యాంకు సిబ్బంది వినూత్న ప్రచారం

ఒంగోలు, మేజర్‌న్యూస్: భారతీయ స్టేట్ బ్యాంక్ అందిస్తున్న వివిధ రుణాలు, కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి ప్రకాశం జిల్లా రీజనల్ కార్యాలయం ఆధ్వర్యంలో బుధవారం ఒంగోలులో వినూత్న తరహాలో ప్రచారం నిర్వహించారు. ప్రకాశంజిల్లా రీజనల్ మేనేజర్ ఎస్. గున్నేశ్వరరావు, ఆర్.ఏ.సి.పి.సి ఏజీఎం పీ.టి వెంకట్రావుల నేతృత్వంలో పట్టణంలోని వివిధ ఎస్.బి.ఐ శాఖలకు చెందిన సిబ్బంది ఒంగోలు రంగారాయుడు చెరువు కట్టపై ఉన్న వాకింగ్ ట్రాక్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బ్యాంక్ ద్వారా అందిస్తున్న వివిధ రుణాలు, కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి కరపత్రాల ద్వారా ప్రచారం నిర్వహించారు. గృహ రుణాలపై అందిస్తున్న ప్రత్యేక రాయితీలు, ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం ద్వారా అందజేస్తున్న రుణాల గురించి తెలిపారు. ఈ సందర్భంగా రీజనల్ మేనేజర్ ఎస్. గున్నేశ్వరరావు మాట్లాడుతూ పండుగల వేళ ప్రత్యేకంగా గృహ రుణాలను తగ్గింపు వడ్డీ రేట్లపై అందిస్తున్నామన్నారు. రుణాలకు సంబంధించి ప్రాసెసింగ్ ఫీజు రాయితీ ఇస్తున్నామన్నారు. గృహ రుణాలు పొందిన వారికి ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం కింద 3లక్షల రూపాయల వరకు రుణం అందిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా బ్యాంక్ ద్వారా అందజేస్తున్న గృహ, వాహన, విద్యా, సూర్యఘర్ రుణాల గురించి వివరించారు. విదేశాల్లో విద్య కోసం కోటి 50 లక్షల వరకు రుణం అందజేసే అవకాశం ఉందన్నారు. భారతీయ స్టేట్ బ్యాంక్‌లో ఖతా ఉన్న వారికి 35 లక్షల రూపాయల వరకు ఎటువంటి హామీ లేకుండా వ్యక్తిగత రుణం మంజూరు చేస్తామని చెప్పారు. ఆర్.ఏ.సి.పి.సి, ఏజీఎం పి.టి.వెంకట్రావు మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 కింద వచ్చే మార్గదర్శకాల మేరకు రాయితీ ఇవ్వనున్నట్టు చెప్పారు. వ్యక్తిగత రుణాలను 4గంటల్లో మంజూరు చేస్తున్నామన్నారు. గృహ రుణాలను అన్ని పత్రాలు ఉంటే ఒకటి లేదా రెండు రోజుల్లో మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. ప్రజలు అందరూ కేంద్ర ప్రభుత్వ పథకాలైన జీవన్ జ్యోతి బీమా యోజన, జనని సురక్ష బీమాయోజన, అటల్ పెన్షన్ యోజన పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో చీఫ్ మేనేజర్లు వేదం రాజేష్ బాబు, పి.వీరయ్య, నాగేశ్వరరావు, కె.రామారావు, బ్రాంచి మేనేజర్లు నిర్మల కుమారి, ఒంగోలు ఆర్‌ఎంసిఏ ఆర్‌బివో సిహెచ్ శ్రీనివాస రావు, ఒంగోలు ఆర్‌బివో హెచ్‌ఆర్ మేనేజర్ నలినికాంత్, కిషోర్, హేమకేసర్, దీప్తి, కె.జానకి రామయ్య, వి. శ్రీనివాసరావు, పి.బి చంద్రశేఖర్, ఎం.సూరజ్, శ్రీధర్, కోటేష్ బాబు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రోన్ సమ్మిట్‌లో జేసి గోపాలకృష్ణ






ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డ్రోన్ సమ్మిట్‌లో భాగంగా విజయవాడ సి.కె కన్వెన్షన్‌లో ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ రోణంకి పాల్గొని 'గ్రామీణ భారతదేశంలో డ్రోన్ల సహకారంతో డిజిటల్ రికార్డులని సృష్టించుట' అనే అంశంపై ప్రజెంటేషన్‌ని వివరించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన గ్రామీణ ప్రాంతాలలో జరిగిన రీ-సర్వే కార్యక్రమంలో పట్టణ ప్రాంతాలలో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వామిత్వ కార్యక్రమంలో 'భూసర్వే ప్రక్రియలో డ్రోన్లు వినియోగించి సాంకేతిక సహకారంతో భూమిని కొలిచిన విధానం, మ్యాప్‌లు తయారీ మొదలగు అంశాలపై అంశాలపై ఆహుతులకు వివరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ రోణంకికి సత్కరించారు.



ఢిల్లీలో గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ మాగుంట శ్రీనివాసులు రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ కార్యదర్శి ఆర్.కటికితల శ్రీనివాస్

# తైక్వాండో పోటీలలో రైజ్ విద్యార్థుల ప్రతిభ



ఒంగోలు, మేజర్‌న్యూస్: స్థానిక రైజ్ కృష్ణ సాయి గ్రూప్ విద్య సంస్థలలో ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థులు జెన్‌టి యు కాకినాడ యూనివర్సిటీ వారు నిర్వహించిన నిర్వహిం చిన తైక్వాండో పోటీలలో విజేతలుగా నిలిచారని కళాశాల సెక్రటరీ శిద్దా హనుమంత రావు తెలియచేసారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ భాస్కర రావు మాట్లాడుతూ జెఎన్‌టియు కాకినాడ యూనివర్సిటి ఆధ్వర్యములో ఈ నెల 22వ తేదీన నిర్వహించిన అంతర్ కళాశాల తైక్వాండో పోటీలు జెఎన్ టియు ఇంజినీరింగ్ కళాశాల వేటపాలెంలో నిర్వహించారని ఈ పోటీలలో జెఎన్‌టియు కాకినాడ యూనివర్సిటి పరిధి లోని పలు ఇంజనీరింగ్ కళాశాలల నుండి విద్యార్థిని విద్యా ర్థులు పాల్గొనగా, వెయిట్ ఆధారముగా బాల బాలికలకు తైక్వాండో పోటీలను నిర్వహించగా రైజ్ కృష్ణ సాయి గాంధీ కళాశాలలో సియస్ఇ విభాగానికి చెందిన విద్యార్థిని షామిలి 46 కేజీల విభాగంలో ప్రధమ బహుమతి, రైజ్ కృష్ణ సాయి ప్రకాశం కళాశాలలో ఇసిఇ విభాగానికి చెందిన విద్యార్థి సాయి వెంకట మౌనిష్ 80 కేజీల విభాగములో తృతీయ బహుమతి గెలుపొందారు అని తెలియచేసారు. కళాశాలల గౌరవ చైర్మన్ ఇస్కాల రంగమన్నారు మాట్లాడుతూ ఇలాంటి క్రీడలు విద్యార్థులకు ఎంత గానో మానసిక ఉల్లాసాన్ని పెం చుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాగ చీఫ్ అడ్వై జర్ శిద్దా ప్రవల్లిక మాట్లాడుతూ రైజ్ కళాశాల విద్యార్థులకు విద్యతో పాటు పలు క్రీడలపై శిక్షణ ఇస్తున్నామని, ఇందులో భాగం గానే విద్యార్థినులకు గతంలో తైక్వాండోపై శిక్షణ కూడా ఇవ్వడము జరిగిందని, యూనివర్సిటీ పోటీలలో రైజ్ విద్యార్థినులు ప్రధమ స్థానములో ఎంపిక కావడము పట్ల ఆనందముగా ముగా ఉన్నదని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గాంధీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్రహ్మ ణ్యం, ఫిసికల్ డైరెక్టర్స్ హిమచంద్రబాబు, సుబ్బారావు పాల్గొని విజేతలను అభినందించారు.

# మాంత్రి డోలాను కలిసిన ఎంపీపీ విజయ దంపతులు

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఒంగోలు జెడ్పీ కార్యాలయంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామిని బుధవారం సంతనూతలపాడు ఎంపీపీ బుడంగుంట విజయ, నాగేశ్వరరావు దంపతులు మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



## బంధం బావి గ్రామంలో సీజనల్ వ్యాధులపై అవగాహన



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని కొర్రప్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బంధం బావి గ్రామంలో సీజనల్ డిసీజెస్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్ర్యమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ రమేష్ బాబు, సూపర్ వైజర్ కందుల ఇశ్రాయేలు మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న కారణంగా మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా, ఫైలేరియా, మెదడు వాపు వ్యాధులు రాకుండా జాగ్రలు తీసుకోవాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని చెప్పారు. నిల్వ నీరు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే పాటించాలని సూచించారు. ఇంటింటికి తిరిగి ఫీవర్ సర్వే నిర్వహించారు. బ్లడ్ స్మియర్స్ సేకరించారు. పారాసెటమాల్ టాబ్లెట్స్ ఇంటింటికి పంచారు. దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలని కూడా సూచించారు.ఈ కార్ర్యమంలో ఏ.ఎన్.ఎం బేగం, ఆశాలు లక్ష్మీ దేవి, మరియమ్మ, చిన్ని బాయి తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ వారోత్సవాలు



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలో స్థానిక ఫ్రెండ్స్ స్టీల్ స్టాల్ సెంట్రల్ యందు హెడ్ కానిస్టేబుల్ రైటర్ గువ్వల అచ్చిరెడ్డి కానిస్టేబుల్ ఎన్.అర్జున్ నాయక్ వీరి ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల దినోత్సవ వారోత్సవాలలో భాగంగా వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. వెలిగండ్ల మండల లోని ప్రజలందరూ పోలీస్ అమరవీరులకు సంఘీభావం వ్యక్తం చేశారు. శాంతి భద్రతల రక్షణకై శరీరాన్ని వదిలారు నీ ధైర్య సాహసాలే మా విధి నిర్వహణకు సోపానాలు మీ జ్ఞాపికాలు మాకు విలువైన జ్ఞాపకాలు భౌతికంగా మీరు అమరులైనప్పటికీ మా హృదయాల్లో సదా స్మరణీయులు అని వారన్నారు. ఈ కార్యక్రమంలో తాతపూడి నాని, టీచర్ ముక్కు వెంకటరెడ్డి, రాయల కాశి అక్కి వెంకటరమణ, గాలి వెంకటేశ్వర రెడ్డి, ప్రసాద్ రెడ్డి, తాడువాయి నాగేంద్ర, వెలిగండ్ల స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## రాజుపాలెం గ్రామ వాగు చెక్ డ్యాం వద్ద మొసలి సంచారం



మార్టూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోనే రాజుపాలెం గ్రామ వాగు చెక్ డ్యాం వద్ద బుధవారం మొసలి సంచారం చేస్తున్నట్లు ఆ గ్రామ రైతు మార్టూరు సీఐ ఏం శేషగిరిరావుకీ సమాచారం అందించారు. దీంతో సీఐ ఫారెస్ట్ ఫీల్డ్ ఆఫీసర్ కే.రమేష్‌కి తెలియజేయగా వెంటనే రాజుపాలెం గ్రామ నాయకులు, సర్పంచ్, ప్రజలకు తెలియజేసి అప్రమత్తంగా ఉండాలని ఆ డ్యాం వద్దకు ఎవరు వెళ్లవద్దని అధికారులు హెచ్చరించారు. అధికారులు గురువారం పరిశీలించి, మొసలిని తీసుకెళతామని తెలిపారు.

## ఇరువురి యువకుల మధ్య ఘర్షణ, ఒకరికి గాయాలు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో దోర్నాల మండలంలోని వై.చర్లోపల్లి గ్రామానికి చెందిన మాట రమేష్(23) పెద్ద దోర్నాల గ్రామానికి చెందిన గుంజి సాయి అనే ఇద్దరు యువకుల మధ్య వివాదం జరగటంతో మాట రమేష్ అనే యువకునికి రక్త గాయాలయ్యాయి. గాయపడిన యువకుడినికి పెద్ద దోర్నాల ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స అందిస్తున్నారు, పెద్ద దోర్నాల ఎస్సై వి.మహేష్ కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు.

# కుక్కల బెడద నుంచి కాపాడాలని వినతి



పామూరు, మేజర్‌న్యూస్: పట్టణ మేజర్ పంచాయతీలో కుక్కల బెడద నుంచి ప్రజల్ని కాపాడాలని టిడిపి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి అరవిందకు వినతి పత్రాన్ని అందజేశారు. రెండు రోజుల నుంచి పట్టణంలో పిచ్చి కుక్కలు ప్రజలపై దాడి చేసి గాయపరిచాయని తక్షణమే పిచ్చి కుక్కల నివారణకు చర్యలు తీసుకోవాలని టిడిపి పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు తెలుగు యువత మండల అధ్యక్షులు ఉప్పలపాటి హరిబాబు, తెలుగు యువత పట్టణ అధ్యక్షులు పందిటి హరీష్ ఆధ్వర్యంలో బుధవారం పంచాయతీ కార్యాలయంలో మేజర్ పంచాయతీ కార్యదర్శి గంగిరెడ్డి అరవిందకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో మూడు నుంచి నాలుగు కుక్కలకు పిచ్చి ఎక్కి తిరుగుతున్నాయని రెండు రోజుల క్రితం పట్టణంలో ఇద్దరిపై దాడి చేశాయన్నారు. అందులో ఒకరికి పిచ్చికుక్కల దాడిలో తీవ్రంగా గాయాలు అవడంతో నెల్లూరు కార్పొరేట్ వైద్యశాలలో వైద్య సేవలు పొందుతున్నారన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో పిచ్చికుక్కలు మిగతా కుక్కలతో కలవడం వలన మిగతా వాటికి కూడా ప్రభలే అవకాశం ఉందని తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు పట్టణంలోని పలు ప్రాంతాలలో తిరిగే సమయాలలో, విద్యార్థులు పాఠశాలలకు వెళుతున్న సందర్భంగా అవి వారి వెంటపడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాయన్నారు. కుక్కల బెడదను నివారించాలన్నారు. ఈ సందర్భంగా మేజర్ పంచాయతీ కార్యదర్శి అరవింద మాట్లాడుతూ పట్టణంలో ఉన్న పిచ్చి కుక్కలను నివారించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మెంటా నరసింహారావు, సాంబయ్య, శేషం మోషే పాల్గొన్నారు.

# ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనకు మహిళా సంఘాలు కృషి చేయాలి



మార్టూరు, మేజర్‌న్యూస్: దశాబ్దాలపైగా సమాజాన్ని పట్టిపీడిస్తున్న హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనకు గ్రామాల్లోని పొదుపు మహిళా సంఘాలు క్షేత్రస్థాయి వరకు కృషి చేయాలని మార్టూరు ఔట్రిచ్ వర్కర్ కె.దుర్గా అన్నారు. మంగళవారం మీకు తెలుసా? ఐఈసీ హెచ్ఐవి ఎయిడ్స్ నిర్మూలన అవగాహన కార్యక్రమంలో భాగంగా బాపట్ల జిల్లా హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ నిర్మూలన సంస్థ హెల్ప్ స్వచ్ఛంద సంస్థ టిఐ ప్రాజెక్టు డైరెక్టర్ బివి సాగర్ ఆధ్వర్యంలో మార్టూరు హెల్ప్ టిఐ అవుట్రిచ్ వర్కర్ కె దుర్గా అధ్యక్షతన మార్టూరు మండలం జొన్న తాళి గ్రామంలో మహిళా సంఘాల మహిళలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. 2030 నాటికి రాష్ట్రంలో హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి పూర్తి నిర్మూల లక్ష్యంతో అందరు కృషి చేయాలని హెచ్ఐవి ఎయిడ్స్ ఎలా సోకుతుంది ఆ వ్యాధి సోకకుండా ఉండాలి అంటే ఎటువంటి జాగ్రత్త తీసుకోవాలి అనే దానిపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులకు ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలు గురించి ఏఆర్టి సెంటర్ నందు సేవలు గురించి, జాతీయ టోల్ ఫ్రీ 1097 గురించి ఇలా పలు ఎనిమిది అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అవగాహన కార్యక్రమాలను క్షేత్రస్థాయి వరకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనపై ఉందని దుర్గా పేర్కొన్నారు. తదనంతరం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రూతు పిఈ, సల్మా, ప్రమీల, పి.రమ్య, ఏ.సరోజినీ, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్స్, ఆర్.ఎంపి మనోహర్ పాల్గొన్నారు.

# తిరిగిరాని లోకాలకు అమృత్ అవార్డు గ్రహీత శ్రీమన్నారాయణ



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్లకు చెందిన కూచిపూడి నాట్య కళాకారుడు మహంకాళి శ్రీమన్నారాయణ కన్నుమూశారు. కేంద్ర ప్రభుత్వ అమృత్ అవార్డును అందుకున్న బాపట్ల కళాకారుడు గా శ్రీమన్నారాయణ గుర్తింపు పొందారు. ఆరు నెలల క్రితం కేంద్ర నాటక అకాడమీ శ్రీమన్నారాయణ కు అమృత అవార్డు ప్రదానం చేశారు. భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవాల్లో భాగంగా కేంద్ర సంగీత నాటక అకాడమీ దేశంలోని కూచిపూడి కళాకారుల్లో 8 పదుల వయసున్న మహంకాళి శ్రీమన్నారాయణకు అమృత్ అవార్డును కేంద్ర ప్రభుత్వం బహుకరించింది. కృష్ణా జిల్లా కూచిపూడి మహంకాళి శ్రీమన్నారాయణ యక్షగాన చక్రవర్తి అయిన దివంగత మహంకాళి సత్యనారాయణ కామాక్షమ్మలకు జన్మించారు. బాల్యం నుండి నాట్యంపై ఎంతో మక్కువ ఉండేది. చిన్నతనంలో ప్రహ్లాదునిగా అద్భుతమైన ప్రదర్శనలిచ్చి మహనీయుల మన్ననలు, సత్ కీర్తిని పొందారు. మహంకాళి 18వ ఏట బాపట్లకు వచ్చి స్థిరపడ్డారు. శ్రీ సత్య హరిశ్చంద్రలో లోహితాక్షుడుగా, మాతంగ కన్యలుగా, ఉషా పరిణయంలో అనిరుద్ధునిగా, దవ్వారికుడిగా, భామాకలాపంలో శ్రీకృష్ణుడిగా, సూత్రధారిగా, అంచెలంచెలుగా అనంత యశోభూషనుణుడై యక్షగాణ చక్రవర్తి సార్ధక నామ ధేయులయ్యారు. వెంపటి చిన సత్యం నృత్య సంరక్షణలో రూపుదిద్దుకున్న క్షీరసాగర మధనంలో అద్భుతమైన ప్రతిభ చూపిన కళాకారుడుగా మహంకాళి గుర్తింపు పొందారు. నాట్యాచార్యుడుగా రాణించిన మహా నృత గురువు మహాంకాళి శ్రీమన్నారాయణ తిరుగులేని స్థానాన్ని కైవసం చేసుకున్నారు. కూచిపూడి నాట్యకళలో దాదాపు 30 వేల మంది శిష్యులను తయారు చేశారు. శిష్యురాలు రమాదేవి హైదరాబాదు కేంద్రంగా కూచిపూడి నాట్య అకాడమీ స్థాపించి రెండు తెలుగు రాష్ట్రాల్లో విశిష్టమైన సేవలు అందిస్తున్నారు. మహం కాళి శ్రీమన్నారాయణ ప్రతిభకు దక్కిన అసలు సిసలైన గౌరవంగా పలువురు పేర్కొన్నారు.ఒక అద్భుతమైన కళాకారుడు మృతి చెందటం బాపట్ల కళారంగానికి తీరని లోటని పలువురు పేర్కొన్నారు.

## గుమ్మలంపాడులో 'పొలం పిలుస్తుంది'



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని గుమ్మలంపాడు, ఎనికపాడు గ్రామాలలో బుధవారం మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సంతనూతలపాడు మండల వ్యవసాయ అధికారిణి పి.పావని గుమ్మలంపాడు గ్రామంలో సాగు చేసి ఉన్న మినుము పంటను పరిశీలించి తగు సలహాలు, సూచనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కె.వి.సుబ్బారెడ్డి, గుమ్మలంపాడు, ఎనికపాడు గ్రామ వ్యవసాయ సహాయకులు ఎ.రవికుమార్, వి.అమూల్య రైతులు పాల్గొన్నారు.

## రౌడీషీటర్లకు ఎస్సై కౌన్సిలింగ్

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని రౌడీషీటర్లకు టంగుటూరి ఎస్సై వి.నాగమల్లేశ్వరరావు బుధవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రౌడీ షీటర్లతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సత్ ప్రవర్తన కలిగి ఉండాలని హెచ్చరించారు. రౌడీ షీటర్‌లో ప్రతి ఒక్కరిని ప్రత్యేకంగా పరిశీలించి వారు చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే అలాంటి రౌడీ షీటర్‌పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై నాగమల్లేశ్వరరావు రౌడీషీటర్లకు హెచ్చరించారు.



## పేకాట శిబిరంపై పోలీసులు దాడి



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ దామోదరం ఆదేశాల మేరకు పుల్లల చెరువు పోలీస్ స్టేషన్ పరిధిలోని పుల్లల చెరువు మండలంలోని ముటుకుల గ్రామంలో పేకాట శిబిరంపై పోలీసులు బుదవారం దాడి చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ సంపత్ కుమార్ మాట్లాడుతూ ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఐదుమందిని అదుపులోకి తీసుకుని వారివద్ద ఉన్న రూ.6100 లు నగదు స్వాధీనం చేసి వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పేకాట, జూదాలు ఆడేవారిపై కఠిన చర్య లు తీసుకోవడం జరుగు తుందని హెచ్చరించారు. స్టేషన్ పరిధిలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్సై తెలిపారు. పేకాట శిబిరంపై దాడిలో ఎ స్సై సంపత్ కుమార్‌తోపాటు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నా రు.

## కంది పంట పరిశీలన



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పడమరకట్ట కిందపల్లి, చిలంకూరు గ్రామాలలో మెట్ట ప్రాంతాలలో రైతులు సాగుచేసిన కంది పంటలను బుధవారం మండల వ్యవసాయ అధికారి కె. రాధ పరిశీలించారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా బుధవారం గ్రామాలలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కందిపంటకు ఎండు తెగులు వ్యాప్తి చెందుతుందని నివారణకు బ్లయ్ టెక్స్, లేదా భావిస్తాన్ పిచ్చికారి చేయాలన్నారు. కంది పంట మొగ్గ పూత దశలో ఉందని గుడ్లు వ్యాప్తి చెందే అవకాశం ఉందని నివారణకు వేప నూనె కలిపి పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## 26న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

కనిగిరి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా ఉపాధి కార్యాలయం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సీడప్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 26వ తేదీన గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఆవరణలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జే.ఉషారాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళా కార్యక్రమమునకు ఎన్ఎస్ ఇన్స్టుమెంట్స్ కంపెనీలు పాల్గొంటున్నట్లు తెలియజేశారు. జిల్లాలోని 19 నుండి 30 సంవత్సరాల మధ్య గల నిరుద్యోగ యువతి,యువకులు పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని కోరారు. ఇంటర్వ్యూలో ఎంపికైన అభ్యర్థులకు 14 వేల నుండి 40 వేల వరకు జీతాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు స్కిల్ హబ్ కోఆర్డినేటర్ ఆర్ బెనర్జీ 8008822821 నెంబర్లను సంప్రదించగలరని తెలియజేశారు.

## పంట పొలాలు పరిశీలన



కురిచేడు, మేజర్‌న్యూస్: మండలంలో ఈ మధ్యకాలంలో కురిసిన వర్షాలకు పంట పొలాల్లో ఉన్న పరిస్థితులను పరిశీలించటం కోసం నిత్యం పంచాయతీ వారిగా మండల వ్యవసాయ అధికారి పి. మధుబాబు ఆధ్వర్యంలో పర్యవేక్షణ జరిగి అవసరమైన మేరకు చీడల నివారణ కొరకు పంటల ఎదుగుదల కొరకు రైతులకు అవగాహన సదస్సులో వివరిస్తున్నాడు. ఇందులో భాగంగా బుధవారం పడమర వీరాయపాలెం రైతు సేవా కేంద్రం, ఆవులమంద గ్రామ రైతు సేవా కేంద్రం పరిధిలోని ముష్ట గంగవరం గ్రామలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయాధికారి, కురిచేడు మధు బాబు అధ్యక్షతన సహాయ వ్యవసాయ సంచాలకులు, దర్శి బాలాజీ నాయక్ సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు, దర్శి బాలాజీ నాయక్, మండల వ్యవసాయాధికారి, కురిచేడు మధు బాబు, హారిక, పడమర వీరాయపాలెం, మల్లికార్జున నాయక్ (ఆవులమంద), ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఉన్నత లక్ష్యంతోనే ఉజ్వల భవిష్యత్తు



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: విద్యార్థి దశలో కష్టపడి విద్య పట్ల కృషి చేసిన ప్రతి ఒక్క విద్యార్థి తమ జీవితంలో ఉజ్వల భవిష్యత్‌కు పునాది వేసుకోగలరు. అటువంటి పునాదులు వేసుకునే కేంద్రాలే విద్యాలయాలు. గత సంవత్సరం మార్చినెలలో నిర్వహించిన పబ్లిక్ పరీక్షలలో పదవ తరగతి, ఇంటర్ మొదటి, రెండో సంవత్సరాలలో మొదటి రెండు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ర్యాంకులు సాధించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి దేవి రెడ్డి రామిరెడ్డి, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ కళాశాల ప్రిన్సిపల్ సుశీల, మండల శాఖాధికాధికారి డి.రామిరెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.రాఘవాచారి, ప్రిన్సిపల్ యస్.సుశీల విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమానంతరం కెజిబివి సిబ్బంది, మండల విద్యాశాఖాధికారి రాంభూపాల్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.

## కొంగలవీడు రోడ్‌లో బీజేపీ సభ్యత్వ నమోదు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా ఆదేశాల మేరకు రాష్ట్ర,జిల్లా అధ్యక్షులు ఆదేశాల మేరకు గిద్దలూరు పట్టణములో కొంగల వీడు రోడ్‌లో గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రజలను కలుసుకొని మోడీకి మద్దతుగా సభ్యత్వం తీసుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జెవి నారాయణ, జిల్లా ఒబిసి కార్యవర్గ సభ్యులు వీర చక్రం, యువ నాయకులు కె.కృష్ణ, రమేష్, ఉపాధ్యక్షులు కె.నాగేశ్వర రావు, సీనియర్ నాయ కులు రాచర్ల కాసులు, నాయకులు పాల్గొనడం జరిగింది.

# పదవీ విరమణ ఉద్యోగి జీవితంలో ఒక భాగం



కనిగిరి, మేజర్‌న్యూస్: ఉద్యోగంలో చేరినప్పుడే ఒక ఉద్యోగి పదవి విరమణ తేదీ ఖరారు అవుతుందని ప్రధానో పాధ్యాయురాలు కలవ విజయలక్ష్మి పేర్కొన్నారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయురాలు మల్లెల నాగభూషణం పదవీ విరమణ సన్మాన కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి వృత్తి ఎంతో పవిత్రమైనదని ఆ వృత్తిలో ఉన్న ఉద్యోగి ఎంతో తృప్తి ని పొందుతారని అన్నారు. ఎంతోమంది విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే గొప్ప అవకాశం ఉపాధ్యాయునికి మాత్రమే సాధ్యమని అన్నారు. ఉపాధ్యాయునిగా చిరకాల సేవలందించి నేడు పదవి విరమణ చేస్తున్న నాగభూషణంకు భవిష్యత్తులో అన్ని మంచిగా జరగాలని ఆమె అభిలాషించారు. యుటిఎఫ్ నాయకులు మీగడ వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుడు ఎంతో కృషి చేసి విద్యార్థులను ఉన్నత స్థాయిలో చూడాలని తాపత్రయపడతారని, విద్యార్థులు కూడా అదే స్థాయిలో క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉపాధ్యాయుల ఆకాంక్షను తీర్చాలని కోరారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఆమెను దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి స్వర్ణ అంగుళీయకాన్ని బహుమతిగా ఇచ్చారు. అనంతరం నాగభూషణం కుటుంబ సభ్యులు ఆమె బంధు మిత్రులు ఆమె చేసిన సేవలను కొనియాడి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సెక్రెటరీ షేక్ దిల్షాద్ బేగం, విశ్రాంత ఉపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి బషీరుని సా, మాజీ విద్యా కమిటీ చైర్మన్ నరేష్, ఉపాధ్యాయులు గౌతమి, గంగవరపు కళావతి, కె.అనురాధ, బట్టు శైలజా రాణి, రుక్మిణీ,ఆవుల కోటేశ్వరి, కిరణ్ కుమారి, శేషు కుమారి, సరస్వతి, డివి రంగా రెడ్డి, టి.రమణా రెడ్డి, పి.సత్య గోపాల్, తాతపూడి బుజ్జి, సుకుమార్, బాల తదితరులు పాల్గొనగా కార్యక్రమాన్ని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ పాశం సుశీల నిర్వహించారు.

# ముగిసిన ఇంటర్ ఫస్ట్ ఇయర్ బ్యాట్మింటన్ సెలెక్షన్స్




వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని బిబిహెచ్ హిందూ డిగ్రీ కళాశాలలో ఆంధ్రకేసరి యూనివర్సిటీ ఒంగోలు ఆధ్వర్యంలో నిర్వహించిన ఫస్ట్ ఇంటర్ కాలేజ్ నెట్ టోర్నమెంట్ పురుషుల బ్యాట్మెంటన్ సెలక్షన్స్ విజయవంతంగా ముగిసినట్లు సెక్రటరీ, కరస్పాండెంట్ సిహెచ్ వాసుదేవరావు తెలిపారు. ఈ క్రీడలకు పరిశీలకులుగా ఆంధ్రకేసరి యూనివర్సిటీ రిజిస్టర్ హరిబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రకేసరి యూనివర్సిటీ పరిధిలో 30 కళాశాలల నుండి క్రీడాకారులు పాల్గొనడం జరిగిందని, మొత్తం 32 టీములు పాల్గొనగా వీరి నుండి 6గురిని యూనివర్సిటీ టీంకు సెలెక్షన్ చేయడం జరిగిందని అన్నారు. యువత క్రీడల పట్ల ఆసక్తి చూపడం ఎంతో అవసరమని, క్రీడల వల్ల శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ధైర్యం కూడా పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి బిబి హెచ్ విద్యాసంస్థల వైస్ ప్రెసిడెంట్ కె. ఏకాంబరేశ్వర బాబు, యూనివర్సిటీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ దేవి వరప్రసాద్, సెలక్షన్ కమిటీ మెంబర్ జి.సాయి సురేష్, పిడిజిడిసి ఉలవపాడు ఆర్గనైజింగ్ సెక్రటరీ బిబిహెచ్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ జి.ఆదిలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఆదిలక్ష్మి మాట్లాడుతూ ఈ పోటీలలో సెలెక్ట్ అయిన టీంలను ఈ నెల 25 ఎస్.ఆర్.ఎం యూనివర్సిటీ చెన్నైనందు జరుగు సౌత్ జోన్ టోర్నమెంట్‌కు పంపుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# పశువులలో గాలికొంటూ వ్యాధి రాకుండా చర్యలు తీసుకోవాలి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: పశువులలో గాలికుంటు వ్యాధి రాకుండా ముందస్తుగా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి పశువైద్యాధికారి డాక్టర్ శ్రావణి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని కామేపల్లి అగ్రహారం గ్రామాల్లో పొలం పిలుస్తుంది అనే కార్యక్రమం మండల వ్యవసాయ శాఖ అధికారి డి.యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి మాట్లాడుతూ ప్రధానమంత్రి పసల్ బీమా కింద సనగా వరి, మిరప పంటలో పంటల బీమాకి సంబంధించిన రైతులు చెల్లించవలసిన ప్రీమియం వివరాలు ఈ కార్యక్రమంలో అవగాహన కల్పించినట్టు ఆయన తెలిపారు. రైతులతో కలిసి వరి పంట పొలాలను పరిశీలించారు. వరి పంటలో ఆకు చుట్టు పురుగు ఉన్నట్టు గుర్తించినట్టు ఆయన తెలిపారు. వాటికి నివారణకు అవగాహన కల్పించినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 3 రోజులు జైలు శిక్ష, జరిమానా



కనిగిరి, మేజర్‌న్యూస్: మద్యం సేవించి ఆటో నడుపుతున్న డ్రైవర్ పై కేసు నమోదు చేసి బుధవారం కనిగిరి కోర్టులో హాజరు పరచగా జడ్జి 3 వేలు జరిమానా తోపాటు 3రోజులు జైలు శిక్ష విధించినట్లు ఎస్సై తుళ్లూరు శ్రీరామ్ తెలిపారు. ఎస్సై శ్రీరామ్ తన సిబ్బందితో పట్టణంలోని పామూరు బస్టాండ్ నందు మంగళవారం సాయంత్రం డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహిస్తున్న సమయంలో ఇందిరా కాలనీకి చెందిన పులిపాటి బాల కేశవులు మద్యం సేవించి ఆటో నడుపుతుండగా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులో మద్యం సేవించినట్లు నిర్ధారించి బుధవారం కోర్టులో హాజరు పరచగా సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ పోలురాజు సదరు వ్యక్తికి 3 వేలు జరిమానా తోపాటు 3 రోజులు జైలు శిక్ష విధించగా రిమాండ్ నిమిత్తం దర్శి సబ్ జైలుకు తరలించినట్లు ఎస్సై తెలిపారు .మద్యం సేవించి వాహనాలు నడిపితే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించి జరిమానా ,జైలు శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## అక్రమ రేషన్ బియ్యం పట్టివేత



కంభం, మేజర్‌న్యూస్: మండలంలోని కందులాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని సినిమా హాల్ సెంటర్లో బుధవారం తెల్లవారుజామున అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత. ప్రభుత్వం పేదవారికి అందించే రేషన్ బియ్యాని రేషన్ మాఫియా వాటిని కొనుగోలు చేసి ఇతర రాష్ట్రాలకు తరలి స్తున్న నేపథ్యంలో సమాచారం ఇవ్వడం తో మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట త్రినాథ్ రంగంలోకి దిగారు. వారు వారి సిబ్బందితో ఎర్రగొండపాలెం నియోజక వర్గం పరిధిలోని అమ్మని గుడిపాడు గ్రా మం నుండి లారీలో తమిళనాడు రాష్ట్రం బంగారుపేట కి సుమారు 650 బస్తాలు పైగా 32 టన్నుల ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని తరలిస్తుండగా అర్ధరాత్రి సమ యంలో ఎంతో చాకచక్యంగా లారీని అడ్డుకొని సీజ్ చేయడం జరిగింది. సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఇటువంటి అక్ర మాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసు కుంటా మని చెప్పారు. బేస్తవారిపేట తహసిల్దార్ జితేంద్ర, వీఆర్వోలు పోలీస్ సిబ్బంది కలిసి వాహనాన్ని సీజ్ చేసి కంభం పోలీస్ స్టేషన్ తీసుకుని వెళ్లారు.

## భూముల రీసర్వేపై గ్రామసభ : తహాశీల్దార్




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలో రీసర్వే జారీ6రెవెన్యూ గ్రామాలలో అభ్యంతరాలపై గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ డి.మంజునాధరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ముండ్లపాడు రెవెన్యూ పరిధిలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ రీసర్వేలో భూమి విస్తీర్ణంలోని తేడాలు జాయింట్ యల్ పి యం నెంబర్ల గురించి రైతులకు వివరించారు. అదేవిధంగా రీసర్వేలో సవరణలకు గ్రామసభల ద్వారా అవకాశం ఉంటున్నట్లు తహశీ ల్దార్ మంజునాధరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మంజునాధరెడ్డి, గ్రామ రెవెన్యూ అధికారి మాల్యాద్రి, సచివాలయం సర్వేయర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యం ఇవ్వాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: పరిసరాలు పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యం ఇవ్వాలని లేకుంటే సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. బుధవారం పట్టణంలోని 10వ వార్డు పాతూరులో మున్సిపల్ చైర్మన్ పర్యటించి వార్డులోని సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు .రహదారికి ఇరువైపులా చిల్ల చెట్లు పిచ్చి మొక్కలు పెరిగి రాకపోకలు ఇబ్బంది పడుతున్నామని మున్సిపల్ చైర్మన్ దృష్టికి తీసుకురాగా వెంటనే మున్సి పల్ సంబంధిత అధికారులను పిలిపించి, పిచ్చిమొక్క లను చిల్ల చెట్లను మున్సిపల్ కార్మికులచే, జేసిబి ద్వారా తొలగించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దు ల్ గఫార్ మాట్లాడుతూ మన ఇళ్ళను ఎంత పరిశుభ్రంగా ఉంచుకుంటామో పరిసర ప్రాంతాలను కూడా అంతే పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.రోడ్లపై ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా, తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి ఇళ్ల వద్దకు వచ్చే పారిశుద్ధ్య కార్మికులకు వాటిని అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ దాసరి పద్మ, మురళీ, మున్సిపల్ ఏఈ కోటేశ్వరరావు,



శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, శానిటేషన్ సెక్రటరీ నాగలక్ష్మి, వార్డు ప్రజలు పాల్గొన్నారు.